# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 116 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజీలు : 8, వెల రూ. 5, ఆదివారం - 04 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna guntur Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad


## ప్రత్యక్ష ఎన్నికకు సిద్ధమవుతున్నాయి వైసీపీ,తెలుగుదేశం పార్టీలు.



సార్వత్రిక ఎన్నికల తరువాత మరో ప్రత్యక్ష ఎన్నికకు సిద్ధమవుతున్నాయి వైసీపీ,తెలుగుదేశం పార్టీలు. విశాఖ వేదికగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికతో ఇరుపార్టీల బలాబలాలు ఏంటో తెలిసిపోనున్నాయి. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమిని చవిచూసింది. 164 స్థానాలతో సంచలన విజయాన్ని నమోదు చేసిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే ఇప్పుడు మరోసారి టీడీపీ, వైసీపీ పార్టీలు అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయ్యాయి. విశాఖలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ

## బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్‌వర్క్ రెడీ..




కేంద్ర ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్ల పునాది క్రమంగా పెరుగుతున్నదని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. ఇప్పటికే బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ పరిధిలో 4జీ సేవలు అందుబాటులో ఉన్నాయని, దాన్ని 5జీ లోకి కన్వర్ట్ చేసే ప్రక్రియ ప్రారంభమైందని

## ఇజ్రాయెల్ లోపల దాడులతో బీభత్సం

హెజ్‌బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ మృతితో పశ్చి మాసియాలో తీవ్ర ఉద్రిక్త

ఇజ్రాయెల్ పై ఏ క్షణమైనా దాడులు జరిగే ముప్పు పొంచి ఉంది.



# రేవంత్ బృందం అమెరికాకు పయనం




- రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను ఆకర్షించడం కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు బయల్దేరారు.
- న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కోతో పాటు దక్షిణ కొరియా సియోల్ నగరంలోనూ రేవంత్ బృందం పర్యటించనుంది.
- 5, 6 తేదీల్లో న్యూయార్క్‌లో వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు.
- 7న డల్లాస్‌లో వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు.

రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను ఆకర్షించడం కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఈ ఉదయం శంషాబాద్ నుంచి ఆయన అమెరికా వెళ్లారు. ఆయన వెంట మంత్రి డి.శ్రీధర్‌బాబు, మిగతా..2లో

# రాజధాని నిర్మాణంపై చిగురిస్తున్న ఆశలు..

- 2019 ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది.
- అమరావతి నిర్మాణం పనులు మరింత వేగం పుంజుకుంటాయని అంతా భావించారు.
- ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి భారీ విజయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది.
- రాజధాని అమరావతి నిర్మాణం తొలి ప్రాధాన్యతగా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.
- అమరావతి ప్రాంతంలో ప్రపంచస్థాయి రాజధాని నిర్మించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు.

## వేగం పుంజుకుంటున్న పనులు..




ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి పదేళ్లు పూర్తైనా.. ఇప్పటివరకు రాష్ట్రానికి సరైన రాజధాని లేదు. 2015 అక్టోబర్‌లో అమరావతి రాజధాని నిర్మాణానికి పునాది పడింది. ఆ తర్వాత రాజధాని ప్రాంతంలో రహదారుల నిర్మాణం, భవనాల నిర్మాణం చేపట్టారు. 2019 ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ అభ్యంతరం చెప్పకపోవడంతో అమరావతి నిర్మాణం పనులు మరింత వేగం పుంజుకుంటాయని అంతా భావించారు. కానీ మూడు రాజధానుల పేరిట జగన్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ వచ్చింది. దీంతో ఇప్పటివరకు ఏపీకి నిర్దిష్ట రాజధాని లేకుండా పోయింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి భారీ విజయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. దీంతో రాజధాని నిర్మాణంపై ప్రజల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్ష అమరావతి నిర్మాణంపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్ పెట్టారు. అమరావతి ప్రాంతంలో ప్రపంచస్థాయి రాజధాని నిర్మించాలనే లక్ష్యంతో ముందుకెళు తున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఐదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లున్న రాజధాని అమరావతి నిర్మాణం పనుల్లో వేగం కనిపిస్తోంది. త్వరితగతిన ఏపీకి ప్రపంచస్థాయి రాజధానిని నిర్మించాలన్న ఆంధ్రుల కళ సాకారం దిశగా అడుగులు పడుతున్నాయి. రాజధాని అమరావతి నిర్మాణం తొలి ప్రాధాన్యతగా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దీనిలో భాగంగా.. భవిష్యత్తులో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా భవన నిర్మాణాల నాణ్యతను శాస్త్రీయంగా అధ్యయనం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

# హిమాచల్‌ప్రదేశ్‌లో క్లౌడ్‌బరస్ట్.. కొట్టుకుపోయిన గ్రామం

-వరదలకు తుడిచిపెట్టుకుపోయిన సమేజ్ అనే గ్రామం

- మెరుపు వరదలలో సమేజ్ అనే గ్రామం మొత్తం కొట్టుకుపోయింది.

-సమేజ్ గ్రామానికే చెందిన బక్షి రామ్ అనే వృద్ధుడు కన్నీటి పర్యంతమవుతూ తన బాధను పంచుకున్నాడు.



హిమాచల్ ప్రదేశ్‌లో ఇటీవల విలయం సృష్టించిన మేఘ విస్ఫోటనం (క్లౌడ్ బరస్ట్) ఒక గ్రామాన్ని సమూలంగా తుడిచిపెట్టేసింది. మెరుపు వరదలలో సమేజ్ అనే గ్రామం మొత్తం కొట్టుకుపోయింది. కేవలం ఒకే ఒక్క ఇల్లు మాత్రమే మిగిలివుంది. హృదయాన్ని కలచివేసే ఈ విషాదాన్ని అదే గ్రామానికి చెందిన అనితా దేవి అనే మహిళ తెలిపింది. బుధవారం రాత్రి తాను, తన కుటుంబ సభ్యులు అందరం నిద్రిస్తున్న సమయంలో పెద్ద శబ్దం వచ్చిందని, తమ ఇల్లు కదిలిపోయిందని ఆమె చెప్పింది. తాము బయటకు వెళ్లి చూడగా ఊరు మొత్తం కొట్టుకుపోయిందని ఆమె విలపించింది. వెంటనే గ్రామంలోని భగవతి కాళీ మాత ఆలయానికి పరిగెత్తుకెళ్లి రాత్రంతా అక్కడే గడిపామని ఆమె భావోద్వేగంతో చెప్పింది. వర్షం విధ్వంసం నుంచి తమ ఇల్లు మాత్రమే బయటపడిందని, కానీ ఇంట్లోని వస్తువులన్నీ కళ్ల ముందే కొట్టుకుపోయాయని వాపోయారు. ఇప్పుడు తాము ఎవరితో కలిసి జీవించాలో తెలియడంలేదని కన్నీరు పెట్టింది. సమేజ్ గ్రామానికే చెందిన బక్షి రామ్ అనే వృద్ధుడు కన్నీటి పర్యంతమవుతూ తన బాధను పంచుకున్నాడు. నా కుటుంబానికి చెందిన దాదాపు 14 నుంచి 15 మంది వరదలో కొట్టుకుపోయారు. రాంపూర్ అనే ఊరిలో ఉన్న నాకు తెల్లవారుజామున 2 గంటల సమయంలో వరదలకు సంబంధించిన సమాచారం అందింది. ఆ సమయంలో వెళ్లలేక తెల్లవారుజామున 4 గంటలకు గ్రామానికి వచ్చాను. నాకు ఆప్యాయతను పంచే కుటుంబ సభ్యుల కోసం ప్రస్తుతం వెతుకుతున్నాను. ఎవరైనా ప్రాణాలతో బతికి ఉంటారేమోనన్న ఆశతో ఎదురుచూస్తున్నాను అని ఆ పెద్దాయన కన్నీళ్లు పెట్టుకున్నారు. కాగా డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రకారం.. క్లౌడ్ బరస్ట్ కారణంగా ఏర్పడిన మిగతా..2లో

## మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు



మాదిగ జాతి ఎవరికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.

ముదిగొండ మండలం కమలాపురంలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు.

నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలకు గేదెలు ఇచ్చి వారిని పరిశ్రమలో వాటా దారులుగా చేస్తామని చెప్పారు.

నియోజకవర్గంలో మిగిలిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే ప్రారంభిస్తామని మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

ఖమ్మం జిల్లా: తెలంగాణలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ముదిగొండ మండలం కమలాపురంలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టి మాట్లాడుతూ... మధిర నియోజకవర్గంలో కొద్ది రోజుల్లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులకు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. అంగన్ వాడీలో 3 వ తరగతి వరకు ఏర్పాటు చేసి నాల్గోతరగతికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు పంపించే ఏర్పాటుకు నాంది పలికామని అన్నారు. అలాంటి పాఠశాలలు రాష్ట్రంలో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇందిరమ్మ డైరీ చిరకాల మిగతా..2లో

# ఎక్సైజ్ శాఖపై సీఎం సమీక్ష..


- లిక్కర్ స్కాంపై సీఐడీ దర్యాప్తు మొదలవుతుందన్న చంద్రబాబు
- త్వరలో ప్రారంభమయ్యే సీఐడీ విచారణకు ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తిగా సహకరించాలని తెలిపారు
- అక్రమాలపై సీఐడీ దర్యాప్తు వారం రోజుల్లో మొదలవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టం చేశారు.
- రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ఆయన ఎక్సైజ్ శాఖపై సమీక్ష నిర్వహించారు.



- ప్రజల ప్రాణాలు తీసే నాణ్యత లేని మద్యం ఇక రాష్ట్రంలో కనిపించడానికి వీల్లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

అమరావతి : ఎక్సైజ్ శాఖలో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై సీఐడీ దర్యాప్తు వారం రోజుల్లో మొదలవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టం చేశారు. మిగతా..2లో


## రైల్వే సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం



- రైల్వే సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు.
- రాజమండ్రి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసేలా నిర్ణయించామని తెలిపారు.

రాజమండ్రి: రైల్వే సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. శనివారం నాడు రాజమండ్రిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,

## కోల్‌కతాలో భారీ వర్షాలు...



కోల్‌కతా: రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. వరదల ధాటికి నగరంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. పలు చోట్ల వాహనాలు కొట్టుకుపోయాయి. లోతట్టు ప్రాంతాలు వరద నీటితో నిండటంతో స్థానికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. కాగా కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వరద నీరు చుట్టు ముట్టింది. విమానాశ్రయ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విమానాశ్రయం రన్‌వే, టాక్సీవేలు జలమయమయ్యాయి. కోల్‌కతాతో పాటు పరిసర ప్రాంతాలైన హౌరా, సాల్ట్ లేక్, బరాక్‌పూర్‌లో కుండపోత వర్షం కురుస్తోంది. దీనికితోడు తీవ్ర అల్పపీడనం ఏర్పడింది. భారత వాతావరణ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ అల్పపీడనం ప్రస్తుతం బిహార్, మిగతా..2లో

# ఇజ్రాయెల్ లోపల దాడులతో బీభత్సం

(మొదటి పేజి తరువాయి..)

టెహ్రాన్: అటు హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా హత్య..ఇటు హెజ్‌బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ మృతితో పశ్చి మాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాంతో ఇజ్రాయెల్ పై ఏ క్షణమైనా దాడులు జరిగే ముప్పు పొంచి ఉంది. ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా.. ఇజ్రాయెల్ లోపల దాడులతో బీభత్సం సృష్టించనున్నట్టు తెలుస్తోంది. సైనిక స్థావరాలే కాకుండా సామాన్య పౌరులను లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ అంచనా వేసింది. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన దగ్గరి నుంచి ఇజ్రాయెల్ గాజాలో భీకర దాడులు చేస్తోంది. అప్పటినుంచి సరిహద్దులో హెజ్‌బొల్లాకు టెల్ అవీవ్ సేనలకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి.. "హెజ్‌బొల్లా మరిన్ని లక్ష్యాలపై గురిపెట్టొచ్చు. ఇజ్రాయెల్ లోపల దాడులు జరగొచ్చని మేం అంచనా వేస్తున్నాం. తన ప్రతిస్పందనను మిలిటరీ లక్ష్యాలకే పరిమితం చేయదు" అని ఇరాన్ హెచ్చరించింది. మరోపక్క, ఇప్పటికే ఇజ్రాయెల్ భూభాగం దిశగా లెబనాన్ పలు రాకెట్లను ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. టెహ్రాన్‌లో హమాస్ నేత ఇస్మాయిల్ హనియా హత్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ప్రత్యక్ష దాడికి ఇరాన్ అగ్రనేత అయతుల్లా అలీ ఖమేనీ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో మాట్లాడారు. దాడులు జరిగితే అండగా ఉంటామని భరోసానిచ్చారు. టెల్ అవీవ్‌కు అండగా ఉండేందుకు అమెరికా రంగంలోకి దిగింది. పశ్చిమాసియాకు యుద్ధ నౌకలు, ఫైటర్ జెట్లను పంపిస్తోంది. ఇక, ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అమెరికా దళాలు ఇజ్రాయెల్‌కు రక్షణగా నిలిచాయి.

# బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్‌వర్క్ రెడీ..

(మొదటి పేజి తరువాయి..)

కేంద్ర టెలికం శాఖ మంత్రి సింధియా శనివారం మీడియాతో చెప్పారు. ఆత్మ నిర్భర్ భారత్ ఇన్షియేటివ్ కింద స్వదేశీ టెక్నాలజీతో రూపుదిద్దుకున్న 4జీ నెట్‌వర్క్ అందుబాటులో ఉందని తెలిపారు. త్వరలో బీఎస్ఎన్ఎల్ ద్వారా 4జీ సేవలు అందరికీ లభిస్తాయన్నారు. 'రిలయన్స్ జియో, భారత్ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా 4జీ నెట్ వర్క్ సేవలు అందుబాటులోకి తెస్తున్నప్పుడు బీఎస్ఎన్ఎల్ లో 4జీ నెట్వర్క్ ఎందుకు తేవడం లేదని పలువురు ప్రశ్నించారు. చైనా, ఏ ఇతర విదేశీ కంపెనీ పరికరాలు వాడకుండా దేశీయంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నెట్ వర్క్ అభివృద్ధి చేయాలని ప్రధాని నిర్ణయం తీసుకున్నారు' అని సింధియా పేర్కొన్నారు. అందుకే స్వదేశీ పరిజ్ఞానంతోనే 4జీ నెట్వర్క్ అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తేజాస్ నెట్ వర్క్, సీ-డాల్, టీసీఎస్ వంటి భారతీయ సంస్థలతో కలిసి దేశవ్యాప్తంగా టవర్ల ఏర్పాటు ప్రక్రియ చేపట్టినట్లు సింధియా తెలిపారు. అక్టోబర్ కల్లా 80 వేలు, మరో 21 వేలు వచ్చే ఏడాది మార్చి కల్లా ఇన్ స్టాల్ చేస్తామని తెలిపారు. 2025 మార్చి కల్లా లక్ష '4జీ నెట్ వర్క్' టవర్లు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తద్వారా ఇంటర్నెట్ ద్వారా వేగంగా డేటా డౌన్ లోడ్, వాచింగ్ టెలివిజన్ తేలికవుతుందన్నారు. 4జీ నెట్వర్క్ పరిధిలోనూ 5జీ సేవలు వినియోగించుకోవచ్చునన్నారు. 5జీ సర్వీసుల కోసం టవర్లలో కొన్ని మార్పులు చేపట్టాల్సి ఉందని, త్వరలో ఈ ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు.

# రాజధాని నిర్మాణంపై చిగురిస్తున్న ఆశలు..

(మొదటి పేజి తరువాయి..)

దీనిలో భాగంగా సచివాలయం హెచ్‌ఓడి టవర్ల ప్రాంతంలో రాఫ్ట్ ఫౌండేషన్‌ను, హైకోర్టు భవన నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి నివేదిక ఇచ్చే పనిని చెన్నై ఐఐటీ బృందానికి అప్పగించగా.. అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లను పరిశీలించి నివేదిక ఇచ్చే పనిని హైదరాబాద్ ఐఐటి బృందానికి అప్పగించింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అమరావతి నిర్మాణాలు అన్నీ మధ్యలోనే నిలిచిపోయాయి. 2019లో అధికారం చేపట్టిన వైసీపీ మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేయడంతో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయింది.

# మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.20 వేల కోట్ల

(మొదటి పేజి తరువాయి..)

వాంఛ ఇదని వివరించారు. నియోజకవర్గంలోని మహిళలను పాడి పరిశ్రమలో వాటాదారులుగా చేసి వారిని పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి 2014కు ముందే ఇందిరమ్మ డైరీని ప్రవేశ పెట్టామని వెల్లడించారు. నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలకు గేదెలు ఇచ్చి వారిని పరిశ్రమలో వాటా దారులుగా చేస్తామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఆర్థికమంత్రిగా బడ్జెట్ ప్రవేశ పెట్టామని తెలిపారు. నియోజకవర్గంలో మిగిలిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే ప్రారంభిస్తామని మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

ఎస్సీ వర్గీకరణపై చర్చ..

మరోవైపు.. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. తీర్పును ప్రభుత్వం భవిష్యత్తులో అమలు చేస్తుందని.. సీఎం రేవంత్ రెడ్డి శాసన సభలో ఒక స్టేట్మెంట్ ఇచ్చారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం సీఎం తనను పిలిచి కమిటీ వేసి, మాదిగ జాతికోసం ముందుకు వెళ్లాలని సూచించారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఈ అంశంలో వాదనలు వినిపించడంలో భాగమైందని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మాదిగ జాతి ఎవరికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తాము సమానత్వం కోసం పోరాటం చేస్తున్నామని ఉద్ఘాటించారు. జాతినే అంటారని తనమంటే దుర్మార్గమని తీవ్రంగా వ్యతిరేకిస్తాం, ఖండిస్తామని అన్నారు. న్యాయ నిపునులతో కమిటీ వేసి నివేదికను సీఎం రేవంత్‌రెడ్డికు సమర్పిస్తామని వివరించారు. ఈ విషయంపై ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాబోయే రోజుల్లో మాదిగ సమ్మేళనం నిర్వహించి.. సీఎం రేవంత్‌రెడ్డికి సన్మానం చేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

# హిమాచల్‌ప్రదేశ్‌లో క్లౌడ్‌బరస్ట్.. కొట్టుకుపోయిన గ్రామం

(మొదటి పేజి తరువాయి..)

మెరుపు వరదల ప్రభావంతో హిమాచల్ ప్రదేశ్‌లోని కులు, మండి, సిమ్లా ప్రాంతాలలో మొత్తం 53 మంది తప్పిపోయారని శనివారం నాటికి తేల్చారు. ఇందులో కేవలం ఆరుగురి మృతదేహాలను మాత్రమే స్వాధీనం చేసుకున్నారు. ఇక వరదల కారణంగా 60కిపైగా ఇళ్లు కొట్టుకుపోయాయని, పలు గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయని డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రత్యేక కార్యదర్శి డీసీ రాణా వెల్లడించారు. కాగా అతి స్వల్ప సమయంలో భారీ వర్షాలు కురవడాన్నే మేఘాల విస్ఫోటనం లేదా క్లౌడ్‌బరస్ట్‌గా పిలుస్తారు. 20 నుంచి 30 చదరపు కిలోమీటర్ల పరిధిలో గంటకు 10 సెం.మీ (100మి.మీ) వర్షపాతం నమోదవుతుంది. ఒక్కోసారిగా ఊహించని స్థాయిలో కురిసే ఈ భారీ వర్షాలు మెరుపు వరదలకు దారితీస్తాయి.

# రైల్వే సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం

(మొదటి పేజి తరువాయి..)

నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రైల్వే డీఆర్ఎం నరేంద్ర పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ... తూర్పు రైల్వే స్టేషన్ వైపు అభివృద్ధి చేసేలా చర్చించామని అన్నారు. రాజమండ్రి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసేలా నిర్ణయించామని తెలిపారు. కేశవరం దగ్గర ఆర్ వోబీ ఏర్పాటు చేశామని చెప్పారు. అనపర్తిలో జన్మభూమి హాల్ట్ ఉంటుందని వెల్లడించారు. అనపర్తిలో త్వరలోనే పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని అన్నారు. జనవరి 2027 కల్లా పనులు పూర్తి చేయాలని నిర్ణయించామని అన్నారు.

అన్నపూర్ణమ్మ పేట అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి: ఎమ్మెల్యే గోరంట్ల

తూర్పు రైల్వే స్టేషన్ రోడ్డును విస్తరణ చేయాలని నిర్ణయించామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించామని అన్నారు. అన్నపూర్ణమ్మ పేట అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తున్నామని చెప్పారు. హేవలాక్ వంతెన పర్యాటక రంగంగా అభివృద్ధిచేస్తామని వివరించారు.

విశాఖ వెళ్లే రైళ్లు అందుబాటులో ఉంచాలి: నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి ఉదయం 10 నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు విశాఖ వెళ్లే రైళ్లు అందుబాటులో ఉంచాలని కోరామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. బిక్కవోలు రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు.

# రేవంత్ బృందం అమెరికాకు పయనం

(మొదటి పేజి తరువాయి..)



సీఎస్ శాంతికుమారి కూడా ఉన్నారు. న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కోతో పాటు దక్షిణ కొరియా సియోల్ నగరంలోనూ రేవంత్ బృందం పర్యటించనుంది. తన పర్యటనలో భాగంగా.. తొలుత ఈనెల 4న న్యూజెర్సీలో జరిగే ప్రవాస తెలంగాణీయులతో జరిగే సమావేశంలో ఈ బృందం పాల్గొంటుంది. 5, 6 తేదీల్లో న్యూయార్క్‌లో వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. 6న పెప్సికో, హెచ్‌సీఏ కంప్యూటర్స్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వాషింగ్టన్ డీసీకి చేరుకుని అక్కడ ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. 7న డల్లాస్‌లో వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అదే రోజు అక్కడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు. 8న శాన్‌ఫ్రాన్సిస్కోలో యాపిల్ ఉత్పాదక బృందం, ట్రైనెట్ సీఈఓ, ఇతర వ్యాపార సంస్థల ప్రతినిధులతో భేటీ అయి చర్చించనున్నారు. 9న గూగుల్, అమెజాన్ తదితర సంస్థల ప్రతినిధులతో సమావేశం అవుతారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో సాయంత్రం జరిగే ప్రవాస తెలంగాణీయుల భేటీలో పాల్గొంటారు. అటు నుంచే సియోల్‌కు..10న శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి బయల్దేరి 11న దక్షిణ కొరియా రాజధాని సియోల్‌కు చేరుకుంటారు. 12, 13 తేదీల్లో ఎల్‌జీ, శామ్‌సంగ్‌తో పాటు .. ఇతర వ్యాపార సంస్థల ప్రతినిధులతో భేటీ అయి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. 13న రాత్రి 11.50 గంటలకు సియోల్ నుంచి బయల్దేరి 14న ఉదయం 10.50 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటారు.

# ప్రత్యక్ష ఎన్నికకు సిద్ధమవుతున్నాయి వైసీపీ,తెలుగుదేశం పార్టీలు.

(మొదటి పేజి తరువాయి..)

ఉప ఎన్నిక జరగనుంది. వైసీపీ ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ జనసేనలోకి ఫిరాయించడంతో ఆయనపై అనర్హత వేటు పడింది. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అయితే ఈ విజయంపై వైసీపీ ధీమాగా ఉంది. ఓట్ల పరంగా ఆ పార్టీ బలంగా ఉండటమే ఇందుకు కారణం. అయితే ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణను ప్రకటించి సంచలనం రేపారు జగన్మోహన్‌రెడ్డి. జగన్ వ్యూహాత్మకంగానే సీనియర్ నేత బొత్ససత్యనారాయణ ను అభ్యర్థిగా ప్రకటించారు. స్థానిక సంస్థలకు సంబంధించి విశాఖ జిల్లాలో వైసీపీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. కూటమి కంటే దాదాపు 600 ఓట్లు అధికంగా ఉన్నాయి. అయితే స్థానిక నాయకులను నిలబెడితే.. అధికార కూటమి అభ్యర్థిని ఢీకొట్టగలరా? అనే అనుమానం ఉండేది. అందుకే బలవంతుడైన నాయకుడిగా గుర్తింపు పొందిన బొత్స సత్యనారాయణ ను బరిలోకి దింపారు. రెండు రకాల వ్యూహాలతో బొత్సను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. వైసీపీ నుంచి ఇతర పార్టీలోకి చేరికలు ఆపడంతో పాటు ఈ ఎన్నికల్లో అద్భుత విజయం సొంతం చేసుకొని టిడిపి కూటమిని దెబ్బతీయడం వంటి కారణాలతో బొత్సను ఎంపికచేశారు. బొత్స ఎంపిక తరువాత జగన్ తో పాటు వైసీపీ శ్రేణుల్లో విజయంపై ధీమా కనిపిస్తోంది. బొత్స బరిలో నిలిచారు కాబట్టి ఖచ్చితంగా గెలుస్తారనే నిర్ణయానికి వచ్చేశారు. టిడిపి అభ్యర్థి ఎవరైనా సరే ముచ్చెమటలు పట్టడం ఖాయమని వైసీపీ శ్రేణులు అంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ వెలువడగానే వైసీపీ అభ్యర్థిని ప్రకటించేశారు జగన్. అయితే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విషయంలో ఇంకా స్పష్టత రావడం లేదు. కూటమిలో టిడిపికే ఛాన్స్ ఉంటుందని తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో టిడిపికి ప్రాతినిధ్యం ఎక్కువ. అందుకే ఆ పార్టీకి అవకాశం ఇవ్వాలన్న వాదన వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో విశాఖ జిల్లాలో.. విశాఖ ఉత్తరం, దక్షిణం, అనకాపల్లి, పెందుర్తి, ఎలమంచిలి తదితర అసెంబ్లీ స్థానాలను వదులుకుంది టిడిపి. అందుకే ఆ పార్టీ నేతలు ఎమ్మెల్సీ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. కూటమి అభ్యర్థిగా గండి బాబ్జి పేరు ప్రధానంగా వినిపిస్తోంది. గత ఎన్నికల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గ టికెట్ ను ఆశించారు బాబ్జీ. కానీ అనూహ్యంగా ఆ సీటు పొత్తులో



భాగంగా జనసేనకు కేటాయించారు. అందుకే ఇప్పుడు గండి బాబ్జి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తెలుగుదేశం పార్టీలో ఆశావహుల సంఖ్య అధికంగానే ఉంది. సీనియర్ నేత దాడి వీరభద్రరావు, గోవింద్, సీతం రాజు సుధాకర్, మైనారిటీ నేత నజీర్ సైతం ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తున్నారు. వైసీపీకి సంఖ్యాబలం ఎక్కువగా ఉండటంతో అభ్యర్థిని నిలబెట్టాలా వద్దా అని టీడీపీ మదనపడుతోంది. అభ్యర్థిని నిలబెట్టి ఓడిపోవడం కంటే పోటీకి దూరంగా ఉండటమే మంచిదని చంద్రబాబు భావిస్తున్నారు. కానీ నేతలు మాత్రం ఈ సీటు కోసం క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు నిర్ణయం ఏంటనేది త్వరలోనే తేలిపోనుంది.

# ఎక్సైజ్ శాఖపై సీఎం సమీక్ష..



(మొదటి పేజి తరువాయి..)

ఇప్పటికే దీనిపై నిర్ణయం తీసుకున్న కారణంగా గత 5 ఏళ్లలో జరిగిన లావాదేవీలపై అన్ని ఫైళ్లు సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే సీఐడీ విచారణకు ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తిగా సహకరించాలని తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ఆయన ఎక్సైజ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఊహించని స్థాయిలో 5 ఏళ్లలో మద్యంలో అక్రమాలు జరిగాయని దీనిపై అన్ని లావాదేవీలు సీఐడీకి అందించాలన్నారు. ప్రజల ప్రాణాలు తీసే నాణ్యత లేని మద్యం ఇక రాష్ట్రంలో కనిపించడానికి వీల్లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్నికల్లో చెప్పినట్లు నాణ్యత లేని మద్యం ఏపీలో లేకుండా చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. మద్యం సేవించే వారితో మాన్పించడం సాధ్యం కాకపోయినప్పటికీ తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యే నాణ్యతలేని మద్యం లేకుండా చేస్తే కొంత వరకు మెరుగైన ఫలితాలు ఉంటాయని సీఎం అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం అడ్డగోలుగా రేట్లు పెంచి పేదలను దోచుకుందని అన్నారు. నాటి మద్యం ధరలు భరించలేక చాలా మంది గంజాయి, కల్తీ మద్యం, నాటుసారా తాగి ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నారని అన్నారు. ఇష్టారీతిన పెంచిన ధరలు పేదల జీవితాలను మరింత నాశనం చేశాయని ఆ ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. తమకు వచ్చిన ఆదాయాన్నంతా పేదలు మద్యానికే ఖర్చు చేసే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. దీనివల్ల వారి కుటుంబాల జీవన ప్రమాణాలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు.

### సమగ్ర అధ్యయనం తర్వాత కొత్త లిక్కర్ పాలసీ

రేట్లు పెంచి పేదవాడిని దోచుకున్న విధానానికి స్వస్తి పలకాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని సమగ్ర అధ్యయనం తరువాత కొత్త మద్యం విధానం రూపొందించాలని ఆదేశించారు. దీని కోసం ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కొత్త మద్యం విధానంపై వచ్చే ప్రతిపాదనలపై కేబినెట్ లో చర్చిస్తామన్నారు. పొరుగు రాష్ట్రాల మద్యం మన రాష్ట్రంలోకి రాకుండా చూడాలని, గంజాయి విషయంలో కూడా ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. మద్యం విధానం ఆదాయం కోణంలో కాకుండా.అవకతవకలకు అవకాశం లేని విధంగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# ప్రపంచంలో రెండవ అత్యంత ధనవంతుడు

శుక్రవారం నాడు ప్రపంచ టెక్ కంపెనీల యజమానుల సంపదలో 68 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 56 లక్షల కోట్ల రూపాయల క్షీణత నమోదైంది. ఇందులో అమెజాన్ యజమాని జెఫ్ బెజోస్ ఎక్కువగా నష్టపోయారు. ఆదాయ ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకపోవడంతో టెక్ బిలియనీర్ల సంపదలో భారీ క్షీణత ఉంది. ప్రపంచంలోని పెద్ద టెక్ బిలియనీర్ల సంపదలో ఎంత క్షీణత కనిపించిందో తెలుసుకుందాం. ఆగస్టు 2న అమెజాన్ షేర్లు 8.8 శాతం పడిపోయాయి అంటే కంపెనీ మార్కెట్ క్యాప్ 134 బిలియన్ డాలర్లు పడిపోయింది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ భారీ స్థాయిలో నష్టపోవాల్సి వచ్చింది. ఒక రోజులో బెజోస్‌కు ఇది మూడో భారీ నష్టం. అంతకుముందు ఏప్రిల్ 2019లో అతను విడాకులు ప్రకటించిన తర్వాత 36 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూశాడు. తరువాత ఏప్రిల్ 2022లో అమెజాన్ షేర్లు 14 శాతం పడిపోయాయి. నాస్డాక్ 100 ఇండెక్స్ 2.4 శాతం పడిపోయిందని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. లారీ ఎలిసన్ (ఒరాకిల్) , ఎలోన్ మస్క్ వంటి టెక్ బిలియనీర్ల సంపద వరుసగా 4.4 బిలియన్ డాలర్లు, 6.6 బిలియన్ డాలర్లను కోల్పోయారు. సెర్గీ బ్రిన్, లారీ పేజ్, మార్క్ జుకర్‌బర్గ్ వంటి ఇతర పెద్ద బిలియనీర్లు కూడా తమ కంపెనీ షేర్లు ట్రేడింగ్‌లో భారీగా నష్టపోయారు. వారి నికర విలువ 3 బిలియన్ డాలర్లకు పైగా క్షీణించింది.

### కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నాం..

ఆగస్ట్ 2న టెక్ బిలియనీర్లు ఏకంగా 68 బిలియన్ డాలర్లు అంటే మొత్తం రూ. 56 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. గత మూడు



వారాల్లో, కొన్ని నిరుత్సాహకర ఆదాయ నివేదికలు,పై ఆధారపడటం వంటివి ఈ కంపెనీల లాభాల నివేదికలను ప్రభావితం చేశాయి. స్వల్పకాలిక లాభాల ఖర్చుతో కూడా పై నిరంతర వ్యయం కోసం ప్రణాళికలను వివరించిన దాని ఆదాయాల కాల్ తర్వాత అమెజాన్ కోసం షేర్లు పడిపోయాయి. బెజోస్ వ్యక్తిగత సంపద పరంగా మస్క్ తర్వాత రెండవ స్థానంలో ఉన్నాడు. ఏడాది పొడవునా అమెజాన్ షేర్లను నిరంతరం విక్రయించాడు. ఫిబ్రవరిలో అతను తొమ్మిది రోజుల వ్యవధిలో 8.5 బిలియన్ డాలర్ల విలువైన అమెజాన్ స్టాకులను విక్రయించాడు. గత నెల జూలైలో అతను 5 బిలియన్ డాలర్ల విలువైన 25 మిలియన్ షేర్లను విక్రయించే ప్రణాళికను ప్రకటించాడు. మొత్తంమీద బెజోస్ 2024లో 13.5 బిలియన్ డాలర్ల విలువైన అమెజాన్ స్టాక్‌ను విక్రయించనున్నట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. విక్రయం తర్వాత అతను ఇప్పటికీ 912 మిలియన్ షేర్లను అంటే కంపెనీలో 8.8 శాతం కలిగి ఉంటాడు.

# బొత్సకు ఎమ్మెల్సీ టికెట్.. జగన్ ప్లాన్ అదేనా..?

విశాఖపట్టణంలో ఎంతోమంది సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణను ప్రకటించడం సొంత పార్టీ నేతలనే ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అధికారంలో ఉన్న ఐదేళ్లూ.. విజయనగరం జిల్లాలో పదవులన్నీ బొత్స కుటుంబానికే కట్టబెట్టారు. బొత్స సత్యనారాయణ ఆశీస్సులు ఉన్నవారికి పోస్టులు దక్కాయి. జగన్ సైతం బొత్సకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. రాజకీయాల్లో సీనియర్ కావడంతో ఆయనకు ప్రయారిటీ ఇవ్వడాన్ని ఎవరూ తప్పుబట్టలేదు. కానీ ప్రస్తుతం ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్ తీసుకున్న నిర్ణయం ఎవరికి అంతుపట్టడం లేదు. అసలు పక్క జిల్లాకు చెందిన వ్యక్తిని ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి అభ్యర్థిగా ప్రకటించడం వెనుక ప్లాన్ ఏమిటనే చర్చ పార్టీలోనే జరుగుతుందట.

### వినతులు ఎన్ని ఉన్నా.. పరిష్కారమే లక్ష్యం!

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు బొత్స సత్యనారాయణకు మంత్రి పదవి ఇవ్వడంతో పాటు, పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించారు. రాజకీయాల్లో సీనియర్ కావడం, గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవంతో పాటు పీసీసీ చీఫ్‌గా పనిచేశారు. బొత్సకు రాజకీయంగా అనుభవం ఉండటంతో ఆయన సేవలను ఉపయోగించుకునే ఉద్దేశంతో జగన్ ప్రాధాన్యత ఇచ్చేవారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సైతం టికెట్ల కేటాయింపులో బొత్స కుటుంబానికి ప్రయారిటీ ఇచ్చారు. బొత్స సత్యనారాయణ భార్య ఝాన్సీలక్ష్మికి విశాఖ ఎంపీ




టికెట్ ఇచ్చారు. ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత కూడా జగన్ బొత్స సత్యనారాయణకు ప్రాధాన్యత ఇవ్వడం వెనుక పెద్ద ప్లాన్ ఉన్నట్లు తెలుస్తోంది. బొత్స సత్యనారాయణ ఉత్తరాంధ్ర ప్రాంతంలో బలమైన నాయకుడిగా ఉన్నారు. ఆయన ఇటీవల కాలంలో కాంగ్రెస్‌కు వెళ్తారనే ప్రచారం జరిగింది. అయితే బొత్స పార్టీని వీడితే ఆయనతో పాటు ఉత్తరాంధ్రలో మరికొందరు నేతలు పార్టీని వీడే అవకాశం ఉందనే అంచనాతో.. బొత్స సత్యనారాయణను ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టారనే చర్చ జరుగుతోంది.

### చంద్రబాబు ప్రభుత్వం రైతులను ఆదుకునే విధంగా పని చేస్తోంది వ్యూహం అదేనా..!

విశాఖపట్టణం జిల్లాలోని స్థానిక సంస్థల్లో ప్రస్తుతం వైసీపీకి బలం ఉంది. దీంతో వైసీపీ అభ్యర్థి గెలిచే ఛాన్స్ ఉంది. ఒకవేళ వైసీపీ ప్రజాప్రతినిధులు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడితే ఫలితం తారుమారయ్యే అవకాశం ఉంది. గెలుపు అవకాశాలు అధికంగా ఉండటంతో బొత్స సత్యనారాయణను వ్యూహంలో భాగంగా నిలబెట్టినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీగా గెలిస్తే రానున్న మూడేళ్లు పార్టీలో కొనసాగే అవకాశం ఉంటుందని, బొత్సతో పాటు ఇతర నాయకులు పార్టీ మారకుండా ఉంటారనే ఆలోచనతోనే జగన్ బొత్స అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు తెలుస్తోంది. బొత్స సత్యనారాయణకు విశాఖ జిల్లాలోని ప్రజాప్రతినిధులు మద్దతుగా నిలుస్తారా లేదా వ్యతిరేకంగా ఓటు వేస్తారా అనేది తేలాల్సి ఉంది

# కోల్‌కతాలో భారీ వర్షాలు...

ఉత్తరప్రదేశ్ వైపు మళ్లుతోంది. పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ జిల్లాలపై అల్పపీడనం ప్రభావం తీవ్రంగా ఉంది. విమానాశ్రయంలో నిలిచిన నీటిని తోడివేయడానికి అధికారులు మోటార్లు ఉపయోగిస్తున్నారు.

### రాగల 12 గంటల్లో అతి భారీ వర్షాలు..

ఓ వైపు వర్షాలు కోల్‌కతాను ముంచెత్తుతుండగా.. రాగల 12 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. హౌరా, పశ్చిమ్ బర్ధమాన్, బీర్భూమ్, పుర్బా బర్ధమాన్, హుగ్లీ, నదియా, ఉత్తర, దక్షిణ 24 పరగణాలతో సహా దక్షిణాది జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. మధ్య, దక్షిణ కోల్‌కతాలోని కొన్ని ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీళ్లు నిలిచినట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి నగరంలోని కొన్ని ప్రాంతాల్లో 7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అయినప్పటికీ కోల్‌కతాలో శుక్రవారం 30.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత, అత్యల్పంగా 26 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

ఐఎండీ హెచ్చరికలు..

కోల్‌కతా సహా పశ్చిమ బెంగాల్‌లోని గంగా నది తీర జిల్లాల్లో 11 సెంటీమీటర్ల వరకు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. పురూలియా, ముర్షిదాబాద్, మాల్దా, కూచ్‌బెహార్, జల్‌పైగురి, డార్జిలింగ్, కాలింపాంగ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, అలీపుర్‌దూర్ జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అలీపుర్‌దూర్‌లో 20 సెం.మీ వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది.

# హైదరాబాద్‌లో అలాంటి ఇళ్లకు పెరిగిన డిమాండ్!



హైదరాబాద్ నగరంలో రూ.1 కోటి నుంచి 2 కోట్ల మధ్య ధర కలిగిన ఇళ్లకు డిమాండ్ బాగా పెరిగింది. నగరంలోని రెసిడెన్షియల్ అమ్మకాలు, లాంచ్‌లలో దాదాపు సగం వాటాను ఈ హై-ఎండ్ హౌసింగ్ సెగ్మెంట్ కలిగి ఉందని సీబీఆర్‌ఈ, క్రెడాయ్ తెలంగాణ సంయుక్త నివేదిక పేర్కొంది. నివేదిక ప్రకారం.. 2021 వరకు 30% వాటాను కలిగి ఉన్న రూ.1-2 కోట్ల విభాగంలో అమ్మకాలు 2022 నుంచి 50 కంటే ఎక్కువ శాతానికి పెరిగాయి. ఇదిలా ఉంటే ఈ కేటగిరీలో లాంచ్‌లు 2022 నుంచి 55-65% వాటాను కలిగి ఉన్నాయి. ఇవి కోవిడ్ మహమ్మారికి ముందు ప్రతి సంవత్సరం 20% కంటే తక్కువగా ఉండేవి. ఇదే క్రమంలో ప్రీమియం ( రూ. 2-4 కోట్లు), లగ్జరీ (రూ. 4 కోట్లకు పైగా) విభాగాలు గతంలో 2021 వరకు మొత్తం లాంచ్‌లలో 5% కంటే తక్కువగా ఉండగా 2023, 2024 ప్రథమార్థంలో నగరం మొత్తం లాంచ్‌లలో 20% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి. మరోవైపు యాదృచ్ఛికంగా 2021 వరకు 50% వాటా ఉన్న మిడ్-సెగ్మెంట్ ( రూ.45 లక్షల నుంచి రూ.1 కోటి) అమ్మకాలు 2024 ప్రథమార్థంలో 25% కంటే తక్కువకు పడిపోయాయి. తత్ఫలితంగా ఈ సెగ్మెంట్‌లో లాంచ్‌ల వాటా కూడా పడిపోయింది. కోవిడ్‌కు ముందు కాలంలో దాదాపు 60-70%తో పోలిస్తే దాదాపు 25%కి క్షీణించిందని నివేదిక పేర్కొంది.

## ప్రజల అవసరాల దృశ్యా మంచినీటి సరఫరాకి అంతరాయం కలిగించకండి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




కుత్బుల్లాపూర్ **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వివిధ ప్రాంతాలకు చెందిన వాటర్ టాంకర్ యజమానులు ఈరోజు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారిని శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదాపూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న కాలనీలకు మంచినీటి ఎద్దడి ఉన్నందున నిన్న కొన్ని కారణాల వలన వివిధ ప్రాంతాలలో వాటర్ సంపులను ప్రభుత్వ అధికారులు సీజ్ చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్సీ గారికి తెలియజేయగా వారు వెంటనే స్పందిస్తూ తక్షణమే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సీజ్ చేసిన వాటర్ సాంపులను యధావిధిగా కొనసాగించాలని మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలియజేశారు.లిఈ కార్యక్రమంలో లక్ష్మి నారాయణ, చంద్ర శేఖర్,రమేష్, స్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొనారు.

## తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం..



పొన్నూరు **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం డప్పేట అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం జరిగింది. పొన్నూరు సెక్టార్ సూపర్వైజర్ శ్యామల పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం తో సమానం పుట్టిన బిడ్డకు గంట లోపు ముర్రుపాలు ఇవ్వటం వలన వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. క్రాఫ్ ప్రతినిధి అంకయ్య, హెల్త్ సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడి కార్యకర్తలు షేక్ రేష్మ, సుకన్య, ఏఎన్ఎం కోటేశ్వరమ్మ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి.

### ఎం. సుధాకర్, నగర కార్యదర్శి, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్







నిజామాబాద్ **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఉత్తర మండల తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, నియంతృత్వ విధానాలను అవలంబించిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, సంక్షేమ పథకాలు, ప్రజా పాలన అందిస్తామన్న హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను, వాగ్దానాలను వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలిచ్చి, ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలివ్వాలన్నారు. నగరంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సమగ్రంగా అమలు చేయాలన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళ, బీడీ కార్మికుల పెన్షన్లు పెంచాలన్నారు. స్కాలర్షిప్, ఫీజు రీయంబర్సుమెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలన్నారు. ధరణి సమస్యలు పరిష్కరించాలన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. యువత ఉపాధికి ప్రభుత్వం రుణాలు మంజూరు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.గోదావరి, కే.సంధ్యారాణి పి.డి.ఎస్.యు జిల్లా ప్రధానకార్యదర్శి కే.గణేష్, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు బి.లింగం మరియు గీత, అమూల్య, దళిత, మహిపాల్, నసీర్, సృజన్, హన్మండ్లు, ఫర్జానా, లక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం ద్వారా పుస్తకాలు పంపిణీ ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




జీలుగుమిల్లి **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ విద్యార్థి మిత్ర పథకం ద్వారా ఉచిత పాఠ్య పుస్తకాలకు, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గౌరవ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లో విద్యార్థుల కొరకు హాస్టల్ మరియు మధ్యాహన భోజన వసతి కల్పించాలని ఎన్ని సార్లు మోరపెట్టుకున్న కనికరించని ప్రభుత్వం.. నూతనం గా ఎన్నికైన పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు 10రోజులకే.. మా పై దృష్టిలో ఉంచి గత వారం - కన్నాపురం లో జరిగిన రివ్యూ మీటింగ్ లో సంబంధిత అధికారులకు చెప్పగానే స్పందించి వెంటనే హాస్టల్ కి ఒక రూమ్ ఏర్పాటు చేసి పక్కనే ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నందు భోజన వసతి కల్పించారు.. .దేవుడిలా మా తరుపు నిలబడి విద్యార్థులకు వసతి కల్పించి వారి భవ్యత్ కు పునాదులు వేసినందుకు... విద్యార్థుల తరుపున , కాలేజీ లెక్చరర్స్ తరుపున కృతజ్ఞతలు తెలియపరిచారు అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమం లో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము మధు టీడీపీ ప్రెసిడెంట్ సుంకల్లి సాయి బీజేపీ అధ్యక్షులు చాట్రతి ప్రసాద్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు గ్రామస్తులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుకున్నారు



## ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



భూపాలపల్లి జిల్లా.... **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన చేసే కార్యక్రమంలో గౌరవ ఐటీ ఇండస్ట్రియల్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,రెవెన్యూ శాఖ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ శాఖ మంత్రి ధనసరి అనసూర్య (సీతక్క), ఎంపీ కడియం కావ్య తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గా రెడ్డి, ట్రేడ్ కమిషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అధికారులు టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా నాయకులు మహమ్మద్ చోటు వలీ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ -ఎక్స్ విజయవంతం...

**కమీషనరేట్ లో 70 మంది బాల కార్మికులకు విముక్తి...**
**ఎవరైనా ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ పాల్పడితే వెంటనే షీ టీమ్స్ ను ఆశ్రయించాలి...**
**హాట్ స్పాట్ ఏరియాలో మఫ్టీల్లో నిఘా,**
**నూతన చట్టాలతో మహిళలకు మరింత రక్షణ...**
**-పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్...**




రామగుండం **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన, వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్- ఎక్స్ కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతంగా ముగిసిందని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి ,విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జులై 1 నుండి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో కమీషనరేట్ పరిదిలో 70 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.పెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-33, బాలికలు - 07 మొత్తం మంది - 40, మంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-23, బాలికలు - 07 మొత్తం మంది-30మంది బాలకార్మికులను గుర్తించి తల్లితండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్బంగా సిపి గారు మాట్లాడుతూ. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కి కాల్చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరఫున షీ టీమ్ పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో ,స్కూల్స్ ,కాలేజీ లలో ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,పోక్సో, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, టి సేఫ్ అప్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, క్యూ ఆర్ కోడ్, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303824700 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. జూలై నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం కి మొత్తం 08 పిర్యాదులు రావడం జరిగింది. అందులో 06 పిర్యాదులు పెద్దపల్లి షీ టీం కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది. 02 పిటిషన్ లు మంచిర్యాల షీ టీం వారికీ వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది . 03 పిర్యాదులను సంబందించిన పోలీస్ స్టేషన్ కి తదుపరి విచారణ నిమిత్తం పంపించి విచారణ అనంతరం 03 ఎఫ్ఐఆర్ లు నమోదు చేయడం జరిగింది. 05 పిటిషన్ లో తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 58 షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -30, మంచిర్యాల జోన్ పరిదిలో - 28 అదేవిధంగా 235 హార్ట్ స్పాట్స్ విజిట్ అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -121, మంచిర్యాల జోన్ పరిదిలో - 114 మరియు ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం




వరంగల్ జిల్లా **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** తెలంగాణ వచ్చినప్పుడు మాదిగ ఉప కులాలను న్యాయం చేస్తానని దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారు భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు మాదిగ ఉప కులాలు అందుకోవడంలో ఎన్ని రోజులు నష్టపోయారని ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పుతో ఎన్నో ఏళ్ల నుంచి మాదిగ పోరాటానికి వారి కృషి ఫలించింది అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటానికి సానుకూలంగా తీర్పురావటం హర్షనీయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి ఎస్సీ వర్గీకరణ కోసం పనిచేసిన ప్రతి ఒకరికి మాదిగ ఉప కులాల సామాజిక వర్గానికి రుణపడి ఉంటుందని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ఆగస్టు 23 వరకు అభిప్రాయాల సమర్పణ......

**పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు....**
**పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్లు ,అదనపు కలెక్టర్లు తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమిషనర్....**
**-సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్...**




రామగుండం **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై అభిప్రాయాలను ఆగస్టు 23 వరకు సమర్పించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాజన్న సిరిసిల్ల , జగిత్యాల ,జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ , పెద్దపల్లి ఆసిఫాబాద్ నారాయణపేట, ములుగు, ఆదిలాబాద్ ,జనగామ నిర్మల్ ,నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ భూ సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ.రాష్ట్రంలో ఉన్న పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును రూపొందించి ప్రజలకు అందుబాటులో పెట్టిందని అన్నారు .నూతన చట్టం ముసాయిదా క్రింద సెక్షన్ 4 ప్రకారం క్రొత్త ఆర్వోర్ రికార్డ్ రూపకల్పన, అందుబాటులో ఉన్న రికార్డ్ సవరణకు అవకాశం ఉందని, గత చట్టం కింద నిలిచిపోయిన సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి సెక్షన్ 6 వెసులుబాటు కల్పించిందని, సిసిఎల్ఏ వెబ్ సైట్ నందు ముసాయిదా బిల్లు అందుబాటులో ఉందని అన్నారు. ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ప్రజలు తమ సలహాలు సందేహాలు, అభిప్రాయాలను సిసిఎల్ఏ వెబ్ సైట్. ద్వారా లేదా మెయిల్ ద్వారా ఆగస్టు 23 వరకు తెలియజేయాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు సూచనలు సకాలంలో అందజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ సూచించారు. ప్రజల నుండి వచ్చిన సూచనలు సలహాలు మేరకు కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొంది స్తుందని సీసీఎల్ఏ కమిషనర్ తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలులోకి వచ్చే లోపు పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని, మరో 3 వారాల వ్యవధిలో పూర్తి స్థాయిలో ధరణి దరఖాస్తులు పరిష్కరమయ్యే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ధరణి ద్వారా వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను తెలియజేయాలని, సీసీఎల్ఏ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజన్ అధికారులు, బి.గంగయ్య, వి.హనుమా నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత మెగా వైద్య శిబిరం సేవలు సద్వినియోగం చేసుకోండి..!!

### వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు"...!!






వికారాబాద్ జిల్లా. **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా పరిధిలోని దారులు మండల్ కొండాపూర్ కలాం గ్రామంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు జరుగుతాయని భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీకొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో, జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్ ద్వారా వడ్ల నందుస్వగ్రామం ధారూర్ మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ లో ఆదివారం నాడు "ఉచిత మెగా వైద్య శిబిరం" నిర్వహించడం జరుగుతుంది, సమయం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు కావున చుట్టుప్రక్కల గల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. వైద్య సేవలు :- కీళ్ల నొప్పులు, కంటి సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులచే వైద్య సేవలు అందించబడును.

## కూటమి ఆధ్వర్యంలో వేలేరుపాడు మండలం వరద బాధితులకు దుస్తులు పంపిణీ



వెలేరుపాడు **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా విలేరుపాడు మండలం ముంపు గ్రామాల్లో పర్యటించిన జనసేన టిడిపి నాయకులు, కమ్మరగూడెం అల్లూరి నగర్ గ్రామాల్లో గిరిజనులకు చిన్నారులకు వృద్ధులకు దుప్పట్లు దుస్తులు సుమారు 250 మందికి అందజేశారు దీంతోపాటు గ్రామంలో పారిశుధ్యం చర్యలు చేపట్టి గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకునేందుకు అధికారులతో మాట్లాడిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డ మణుగు,రవికుమార్ తెలిపారు. ఏ బి కే ఎస్ అఖిలభారత కాపు సంఘం నియోజకవర్గ కన్వీనర్ సూరే శ్రీనివాస రావు, మండల అధ్యక్షులు తారాబత్తుల ధనుంజయ వేలేరుపాడు మండలం జనసేన అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, టిడిపి జనసేన నాయకులు సంజయ్ అశోక్, పారేపల్లి స్వామి కొట్టే తులసీరామ్ సూర్య క్రాంతి తొమ్మిదేళ్ల శ్రీనివాస్. కొట్టే లక్ష్మణరావు మంగి శెట్టి గూడెం టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మక్కాన్ సింగ్ సేవ సమితి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభించిన చైర్మన్ మనాలి ఠాకూర్....




రామగుండం **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** శనివారం పాలకుర్తి మండల కేంద్రంలో మక్కాన్ సింగ్ సేవ సమితి ఆధ్వర్యంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ చేతుల మీదుగా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది. అనంతరం మక్కాన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ మాట్లాడుతు. మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతిఒక్కరికి ఉపాధి కల్పించే దిశగా ముందుకు వెళ్తున్నాం. అదే క్రమంలో ఈ రోజు పాలకుర్తి మండలం గుడిపల్లి, జయ్యారం గ్రామాల్లో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, భారీఎత్తున గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## నేడు ఏలేశ్వరం గొంటువానిపాలెం
# రోడ్డు మరమత్తు పనులు ప్రారంభం
## పాల్గొననున్న ఎమ్మెల్యే శిరీషా దేవి



రాజవొమ్మంగి, ఆగస్టు 03 జనం రిపోర్టర్ : ఏజెన్సీ ముఖద్వారమైన ఏలేశ్వరం గొంటువానిపాలెం రోడ్డు మరమత్తుల పనులను ప్రారంభించుటకు ఆదివారం రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యులు మిరియాల శిరీషా దేవి,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు ఎం విజయ్ భాస్కర్ లు ఉదయం 10గం.లకు గొంటువానిపాలెం వస్తున్నారు.ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ,బిజెపి పార్టీల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొనాలని రాజవొమ్మంగి తెదేపా పార్టీ మండల కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ లు కోరారు

## పదకొండో వేజ్ బోర్డు లో ఉన్న రిటైర్డ్ కార్మికుల కు పెన్షన్ సవరించడం తో పాటు పెన్షన్ ఏరియర్స్ చెల్లించాలి.....



రామగుండం ఆగస్టు 03 జనం రిపోర్టర్ : బొగ్గు గని కార్మికుల 11వ. వేజ్ బోర్డ్ ఒప్పందం 1-జూలై-2021 నుంచి అమలు కాబడి గత సంవత్సరం మే మాసం లో కోల్ ఇండియా, సింగరేణి ఉద్యోగులకు వేతన ఒప్పందం యూనియన్ లు చేసుకోవడం జరిగిందని ,దాని ప్రకారం రిటైర్డ్ ఐన కార్మికుల కు పెన్షన్ సవరించడం తో పాటు పెన్షన్ ఏరియర్స్ చెల్లించె విధంగా సింగరేణి యాజమాన్యం, సి.ఎం.పి.ఎఫ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సింగరేణి లో జూలై 2021 నుండి మే 2023 వరకు దిగి పోయిన కార్మికుల కు 11వ. వేజ్ బోర్డు ప్రకారం పెన్షన్ సవరించి ఏరియర్స్ చెల్లించాల్సి ఉండగా, ఇంత వరకు యాజమాన్యం పరిష్కారం చేయలేదని, దీని వల్ల రిటైర్డ్ కార్మికుల కు తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. వేజ్ బోర్డు ఒప్పందం ప్రకారం వేతనాలకు సంభందించిన పెరిగిన ఏరియర్స్ 2024 ఫిబ్రవరిలో రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఏరియర్స్ చెల్లించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గత మూడు నెలల క్రితం రిటైర్డ్ కార్మికులు తమ వ్యక్తి గత వివరాలను గనుల సంక్షేమ అధికారులకు సమర్పించడం జరిగినప్పటికీని ,ఇంతవరకు పెరిగిన వేతనాల ప్రకారం పెన్షన్ లెక్కించి సి.ఎం.పి.ఎఫ్ అధికారులకు పంపినా, సీఎంపిఎఫ్ అధికారులు నూతన ఫార్మేట్ లో విశ్రాంత ఉద్యోగుల వివరాలు అందించాలని, సింగరేణి అధికారులకు వాపస్ చేయడం తో విశ్రాంత ఉద్యోగుల కు పెరిగిన పెన్షన్, పెన్షన్ ఏరియర్స్ అందుకోలేక పోతున్నారని ఆయన తెలిపారు. సింగరేణి యాజమాన్యం, కోల్ మైన్స్ ప్రావిడెంట్ అధికారులు చొరవ తీసుకొని విశ్రాంత ఉద్యోగులకు పెరిగిన పెన్షన్ తో పాటు బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సామాజిక సేవకుడు, నేషనల్ అవార్డు గ్రహీత, పాత్రికేయులు, కనుకుంట్ల రమేష్ ను ఘనంగా సన్మానించిన ఈశ్వర కృప వృద్ధాశ్రమం నిర్వాహకులు...



రామగుండం ఆగస్టు 03 జనం రిపోర్టర్ :గోదావరిఖని కి ప్రాంతానికి చెందిన కనుకుంట్ల రమేష్ ని ఈ ప్రాంతంలో సామాజిక సేవా, వివిధ రంగాలలో సేవలో చేస్తున్న సేవలను గుర్తించి శుక్రవారం వారిని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు పిటి స్వామి, వారి యొక్క కమిటీ సభ్యులు అందరూ కలిసి వారికి శాలువాతో సన్మానం చేసి ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పి.టి స్వామి మాట్లాడుతూ. రమేష్, ఈ ప్రాంతంలో సామాజిక సేవకుడిగా, దళిత సంఘం నాయకుడిగా, పాత్రి కేయుడిగా.. తనదైనా శైలి లో.. వివిధ రంగాలలో సేవలను అందిస్తూ,ప్రజల మన్ననలను పొందుతున్నారని,రానున్న రోజులలో ఈ ప్రాంతానికి మరింతగా తన సేవలను అందించాలని కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు మరియు వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీను నెరవేర్చిన తెదేపా శ్రేణులు
### మండల కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు,జెడ్పీటీసీ వడుగుల జ్యోతి



రాజవొమ్మంగి, ఆగస్టు 03 జనం రిపోర్టర్ :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని గడుఓకుర్తి పంచాయతీ దోనేలపాలెం గ్రామంలో కరెంట్ కొరకు గ్రామ ప్రజలు విజ్ఞప్తి మేరకు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా తెదేపా పార్టీ శ్రేణులు ఇచ్చిన హామీను శనివారం కరెంటు స్తంభాలు వేయించి గ్రామంలోకి కరెంట్ వచ్చేలా చర్యలు తీసుకున్నారు నాడు ఎన్నికల ప్రచారంలో పనులు చేస్తామని నేడు నెరవేర్చడం జరిగిందని అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు శివాజీ రాజు,టీడీపీ మండల పార్టీ ప్రెసిడెంట్ లబ్బర్తి ఎంపీటీసీ గొల్లపూడి పెద్దిరాజు, జెడ్పీటీసీ వడుగుల జ్యోతి తెలియజేసారు సహకరించిన కరెంట్ సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి ఆమె భర్త విజయభాస్కర్ సహాయ సహకారాలతో మండలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు,జెడ్పీటీసీ వడుగుల జ్యోతి,దూసరపాము ఎంపిటిసి నల్లా సత్తిబాబు,బూత్ ఇంచార్జీ ముర్ల వీరబాబు,నమ్మి అప్పారావు,రెడ్డి రమణ,పడాల చిన్నబ్బాయి,వెలిశెట్టి భద్రం,తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుదు గాలి రామ్మోహన్రావుకు భద్రాచలం డాక్టర్ల అభినందనలుసిటీ స్టైల్ జిమ్ కోచ్ జివ రామిరెడ్డి.



ఎటపాక ఆగస్టు 03 జనం రిపోర్టర్ :ఈనెల 21 నుండి 25 వరకు మధ్యప్రదేశ్ ఇండోర్ లో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుదు గాలి రామ్మోహన్ రావు 74 సంవత్సరాల వయస్సులో 4 బంగారు పథకాలను సాధించడం జరిగింది . రామ్మోహన్ రావు గారు గతంలో కూడా మరో 6 బంగారు పథకాలు జాతీయ స్థాయిలో సాధించడం జరిగింది. ఈ పథకాలు సాధించిన గాలి రామ్మోహన్రావును భద్రాచలం డాక్టర్స్, జీవన్ హాస్పటల్ కు చెందిన డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మిమ్స్ హాస్పిటల్ కు చెందిన ఆర్థోపెడిక్ డాక్టర్ గురు తేజ, మరియు నేషనల్ పవర్ లిఫ్టర్ మహంతి వెంకటకృష్ణాజి ( సుధా జ్యువెలర్స్ అధినేత), గుగులోతు శోభన్ నాయక్ ( ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ) మరియు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, 74 సంవత్సరాల వయసులో బీపీ మరియు షుగర్ ఒంటి రోగాలతో హాస్పిటల్స్ కు వచ్చి మెడిసిన్స్ వాడే వయసులో, గాలి రామ్మోహన్రావు ఆ వయసు వారందరికీ కూడా ఒక రోల్ మోడల్ గా ఉండటమే కాకుండా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు, భద్రాచలానికి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి, క్రీడా పరంగా జాతీయస్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.డాక్టర్ గురుతేజ, ఏముకుల వైద్య నిపుణులు మాట్లాడుతూ, 74 ఏళ్ల వయస్సులో నడుము నొప్పి, మోకాళ్ళ నొప్పులు అని వచ్చే పేషెంట్ లు కనపడతారు తప్పితే, ఇలా జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం ఏ కాకుండా, ఎలాంటి అనారోగ్యం లేకుండా వున్నా గాలి రామ్మోహన్ రావు గారిని అందరూ ఆదర్శంగా తీసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవటమే కాకుండా,?? ఏదో ఒక క్రీడలో నైపుణ్యం సంపాదించి తమ జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవాలని పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ పాలన అంటే ఎమర్జెన్సీ పాలన....?
### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ





నిజామాబాద్ ఆగస్టు 03 జనం రిపోర్టర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎట్లా ఉంది అంటే అరచేతిలో వైకుంఠం చూపెట్టి యావత్ తెలంగాణ ప్రజల కళ్ళలో కారం కొట్టిందన్నారు ఇందిరమ్మ రాజ్యస్థాపన అంటు ప్రజలను నయ వంచన గురి చేసిందని,కాంగ్రెస్ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు ఈ బడ్జెట్ వల్ల ఒరిగింది ఏమి లేదన్నారు కాంగ్రెస్ నాయకులు పదే, పదే ఇందిరమ్మ రాజ్యస్థాపన అంటే 1975 లో ఇందిరమ్మ పాలనలో తీసుకొచ్చిన ఎమర్జెన్సీ తెలంగాణలో తెస్తారెమో అని అనుమానం వస్తుందని రాష్ట్ర పరిస్థితులు చుస్తే గత ప్రభుత్వమే అప్పుల కుప్ప చేసిందంటే ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అదే తోవలో పోతుందని చివరికి ఆర్థిక సంక్షోభం ఈ రాష్ట్రంలో వస్తుందా అని భయమేస్తుందని అన్నారు లా ఆర్డర్ విషయంలో కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం విఫలం అవుతుందని రోజురోజుకి ఆడబిడ్డల పైన అత్యాచారాలు, ప్రశ్నిస్తే నిర్భంధాలు,డ్రగ్స్ కి అడ్డాగా తెలంగాణ మారుతుందని , ఇగ రాజకీయ పరిస్థితులు చుస్తే మన ముఖ్యమంత్రి గారు పులి తోలు కప్పుకున్న మేకల ఉందని ఎప్పుడు ముఖ్యమంత్రి సిటు పోతుందనే భయంలో ఉన్నారని విటన్నిటిని చుస్తే కాంగ్రెసొళ్ళు చెప్పే ఇందిరామ్మా ఎమర్జెన్సీ పాలన వస్తదా అని అనుమానం కలుగుతుందన్నారు ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్ల, 420 హామీలతో అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో అమలుచేస్తానన్నా హామీలకు పెద్ద గాడిద గుడ్డు పెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు మహిళలకు ఇస్తానన్న 2500,ఇందిరమ్మ ఇండ్లు,విద్యార్థులకు విద్య భరోసా 5 లక్షలు , చేయూత కింద పెన్షన్ 4000 ల పెంపు విటన్నిటికీ కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో గాడిద గుడ్డు ప్రవేశపెట్టిందన్నారు డిక్లరేషన్ల పేరుతో తెలంగాణ సబ్బండా వర్గాలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ భద్రకాళి అమ్మవారి సాక్షిగా రాహుల్ బాబా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరుతో మోసం చేసింది రైతులకు, కౌలు రైతులకు 15000,వరి పంటకు బోనస్ 500,24 గంటల నిరంతర ఉచిత కరెంటు అని ఏక కాలంలో 2లక్షల రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు అనేక ఆంక్షలతో, నిబంధనలతో కొంత మందికే రుణమాఫీ చేసి మిగతా గ్యారంటీలకు శతగోపం పెట్టింది, అర్హులైన రైతులు రుణమాఫీ కోసం బ్యాంకుల ముందు ధర్నా చేసే పరిస్థితి ఉందన్నారు.హైదరాబాద్ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా యావత్ నిరుద్యోగులను, యువతను యూత్ డిక్లరేషన్ పేరుతో మోసం చేసింది 2 లక్షల ఉద్యోగాలు పూర్తి చేస్తామని,నిరుద్యోగ భృతి 4 వేలు అని,జూన్ నాటికే జాబ్ క్యాలండర్ ప్రకటిస్తాం అని,బిజెపి ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే మొన్న మంత్రిమండలి ఆమోదం చేసారు. సెప్టెంబర్ నాటికీ నియామకాల భర్తీ అన్నారు యావత్ తెలంగాణ నిరుద్యోగ బిడ్డలు ఎదురుచూస్తున్నారు తక్షణమే నియామకాల భర్తీకి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు రేవంత్ సర్కార్ తన పార్టీలో ఉన్న రాజకీయ నిరుద్యోగులకు మాత్రం కులానికో కార్పొరేషన్ పెట్టి పదవులు ఇచ్చి జీతాలు చెల్లిస్తుంది కానీ ఆ కార్పొరేషన్ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా బడ్జెట్ పెట్టకపోవడం సిగ్గు చేటు, ఆ పార్టీ రాజకీయ నిరుద్యోగ నాయకుల పైన ఉన్న చిత్తశుద్ధి తెలంగాణ నిరుద్యోగుల పైన లేదా అని ప్రశ్నించారు బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం, ఇందిరామ్మా రాజ్యస్థాపన అంటు గొప్పలు చెప్పే కాంగ్రెస్, రేవంత్ సర్కార్ అసెంబ్లీ సాక్షిగా వర్గాలను మోసం చేసింది చేవెళ్ల %ంఎ, ర్% డిక్లరేషన్ పేరుతో దళిత, గిరిజనులను మోసం చేసింది అంబేద్కర్ అభయ అస్తం పేరుతో వారికీ ఇస్తానన్న 12 లక్షలు ఎక్కడ పోయినాయి దళిత గిరిజనుల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ప్రేమా ఇదేనా అని ప్రశ్నించార తెలంగాణలో 50% పైన ఉన్న వర్గాన్ని వంచించింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో కేవలం 9 వేల నిధులు కేటాయించింది అంతే కాకుండా వచ్చే స్థానిక ఎన్నికల్లో 23% నుండి 42 % పెంచుతామన్నా హామీని వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు మహిళ సంక్షేమ ప్రభుత్వం అని మా తెలంగాణ ఆడబిడ్డలను మోసం చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పెళ్ళైన ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం అన్నారు దాని ఊసే లేదు మరి ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 6% కస్టమ్ డ్యూటీ తగ్గించడం వల్ల బంగారం ధరలు కూడా తగ్గినాయి మా ఆడబిడ్డలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు కల్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని డిమాండ్ చేసారు 18 సంవత్సరాలు నిండిన చదువుకునే ఆడపిల్లలకు ఎలక్ట్రికల్ స్కూటీ అన్న రేవంత్ మరి వాటి తయారీ ఎంత వరకు వచ్చిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిందటు రాష్ట్రాన్ని కాళేశ్వరం పేరుతో దోచుకుంది అంటూనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్రాన్ని మరింత అప్పుల కుప్పగా చేసి చివరికి రాష్ట్రాన్నే అమ్మే ప్రయత్నం ఈ కాంగ్రెస్ పార్టీ చేస్తుంది వాళు ్ర కాళేశ్వరం పేరుతో దోచుకుంటే, వీళ్ళు మూసి పేరుతో కోట్లరూపాయలు దండుకోవాలని చూస్తున్నారు, గత ప్రభుత్వం హయాంలో కన్న 7వేల కోట్లు ఎక్సైజ్ ఆదాయం వస్తుందని చెప్పిన విధానం చుస్తే గత ప్రభుత్వం ఊరుకో బెల్ట్ షాప్ పెడితే మరి ఈ ప్రభుత్వం వీధికో బెల్ట్ షాప్ పెట్టి యువత సామర్థ్యాన్ని నిర్వీర్యం చేయాలనుకునే ధోరణిని పూర్తిగా ఖండించారు. . నా తెలంగాణ కోటి రాతనాల వీణ అన్నదశరథి కృష్ణమాచార్యులు ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసే కవితలు రచించిన దశరథిని నిజాం నిర్భందించి ఆనాడు మా నియోజకవర్గంలో ఉన్న ఖిల్లా జైల్లో బందించడం జరిగింది దశరథి లాంటి మహనీయులు గడిపిన ఖిల్లా,, హిందువుల ఆరాధ్య దైవం అయినా శ్రీరాముడు కొలువై ఉన్న రఘునాథ ఆలయం నేటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పరాయియోని పాలనలో అదే పరిస్థితి మన తెలంగాణ సాధించక మన పాలనలో అదే వివక్షా ఖిల్లా రామాలయ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించి పర్యాటక కేంద్రంగా మార్చాలని పత్రిక ముఖంగా డిమాండ్ చేసారు నియోజకవర్గంలో ఇప్పటివరకు 8 నెలలో 8 మీటర్ల రోడ్ కూడా వేయలేదని రోడ్స్ డ్రైనేజీ అధ్వాణమైన పరిస్థితి ఉందని డబుల్ బెడ్ రూమ్ నాగారంలో 396,బైపాస్ 252 అర్హులైన వారికీ కేటాయించాలని అవి ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నాయని కి వ్యతిరేకంగా ఎంపిక చేసిన లిస్ట్ రద్దు చేసి అర్హులైన వారికీ కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది హబ్ 45 కోట్ల బడ్జెట్ తో నిర్మించి 680 సీటింగ్ కెపాసిటీ ఉన్న హబ్ లో లీడింగ్ కంపెనీ తీసుకొచ్చి ఇక్కడ ఉన్న యువతకు ఉపాధి కల్పించాలని మంత్రి శ్రీధర్ బాబు గారిని కోరడం జరిగిందన్నారు నిజాం షుగర్ ఫ్యాక్టరీ బోధన్, ముత్యం పేట్ షుగర్ ఫ్యాక్టరీ చేరిపించడమే కాకుండా అభివృద్ధికి నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేయడం జరిగిందన్నారు తెలంగాణ యూనివర్సిటీ లో మౌలిక సౌకర్యల కల్పనతో పాటు ఇంజనీరింగ్ కళాశాల మంజూరుకు డిమాండ్ చేయడం జరిగిందన్నారు నియోజకవర్గంలో గృహజ్యోతి ఇంకా పూర్తి స్థాయిలో అమలు కాట్లేదని విధ్యుత్ శాఖవారు ముక్కు పిండి వసూళ్లకు పాల్పడుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ మాదిరిగానే ప్రవర్తిస్తుంది అదే నియంతృత్వం పోకడలకు పోతుంది నియోజకవర్గలలో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులకు నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఇవ్వడానిన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్న ప్రజాస్వామ్యంలో ప్రజల విశ్వసంతో, ప్రజలచేత ఎన్నుకోపడ్డ ఎమ్మెల్యేలను కాకుండా ప్రజల ప్రజలు తిరస్కరించిన వారికీ నిధులు ఇచ్చి కమీషన్లకు దోపిడీకి తేర లేపాలని చుస్తే చూస్తూ ఊరుకోము అని హెచ్చరిస్తున్న. ఈ కార్యక్రమం లో బీజేపీ కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం అంటున్న ప్రముఖ విద్యాసంస్థలు సూర్య విద్యా వికాస్ ప్రగతి ఇండియన్ డిజిటల్ స్కూల్ వరద బాధితులకు వంట సామాగ్రి అందజేశారు



వెలేరుపాడు ఆగస్టు 03 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా వెలేరుపాడు మండలం ఇటీవల జరిగిన పెద వాగు ప్రాజెక్ట్, వరద బాధితులకు ప్రముఖ జంగారెడ్డిగూడెం విద్యాసంస్థలు మేము సైతం అంటూ బాధితులకు వంట సామాగ్రి అందజేశారు కమ్మరిగూడెం, అల్లూరి నగర్ ,గ్రామస్తులకు వంట సామాగ్రి అందజేశారు వారి క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు, వరదలకు గురైనటువంటి గ్రామాలను పర్యటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు గత 15 రోజుల నుండి జలదిగ్బంధంలో ఉన్నటువంటి గ్రామాలను గుర్తించి రానున్న రోజుల్లో మరిన్ని ప్రోత్సాహం మా సంస్థల నుండి అందించే విధంగా మా యొక్క విద్యాసంస్థలు ఏవైతే ఉన్నాయో వరదలకు గురైనటువంటి గ్రామాలు కు మావంతుగా ఆర్థిక సహాయం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అమరవారపు అశోక్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది, జంగారెడ్డిగూడెం లోని సూర్య విద్యాసంస్థలు, విద్యా వికాస్ విద్యా సంస్థలు, ప్రగతి స్కూల్, ఇండియన్ డిజిటల్ స్కూల్ కిడ్స్ కాన్వెంట్ విద్యాసంస్థలు వారు కమ్మరిగూడెం గ్రామం వారికీ వంట సామాగ్రి పంపిణి మండల పార్టీ ప్రెసిడెంట్అమరవరపు అశోక్ గారి ఆధ్వర్యంలో వారికి ఇవ్వడం జరిగింది శాఖమూరి సంజీవులు, మండల సెక్రెటరీ, కట్టంరాంబాబు, వైస్ ప్రెసిడెంట్, కురుమేల్ల సుధాకర్, మండల తెలుగు యువత అధ్యక్షులు, కోటిపల్లి ముత్యాలరావు, చాపర్ల శ్రీను అధికార ప్రతినిధి, భేతి శ్రీను, గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు

## అసంఘిక కార్యకలాపాలకు అడ్డాగా జడ్పీ హైస్కూల్ ఎదుట ముండ్ల పొదలు



రేపల్లె ఆగస్టు 03 జనం రిపోర్టర్ : మండల కేంద్రమైన నిజాంపట్నంలోనే జిల్లాలి పరిషత్ హై స్కూల్ ఎదురుగా ఉన్న తుమ్మ చెట్ల పొదలు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది ఈ సమస్యను ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు సోదరుడు వైసీపీ నాయకుడు ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన శనివారం జెసిపి ని స్వయంగా తీసుకువచ్చి దట్టంగా ఉన్న ముళ్లపొదలనుతొలగగించారు. మరియు పక్కనే ఉన్న మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బోధన కావాల్సిన మౌలిక వసతులను గురించి ఆరా తీశారు. మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ లోనే ప్రధానోపాధ్యాయుడు శివన్నారాయణ తో చర్చించి పాఠశాలలో విద్యార్థులు హాజరు శాతం ఎంత మరియు విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. రాత్రి సమయాలలో మందుబాబులు స్కూలు ఆవరణలో మందు సేవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రసాదం వాసుదేవ, సర్పంచ్ కట్ట పోలేరమ్మ, ఉప సర్పంచ్ మార్కండేయులు, ఎంపీటీసీ సభ్యులు నాజర్ ఖాన్, ప్రధానోపాధ్యాయుడు శ్రీమన్నారాయణ, పంచాయితీ నెంబర్లు వైసీపీ నాయకులు ఉన్నారు.

## కుకునూర్ మండల ఎన్డీఏ కూటమి నాయకుల అత్యవసర సమావేశం



కుకునూరు ఆగస్టు 03 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం కుకునూరు గ్రామంలో ఎన్డీఏ కూటమి నాయకులు జనసేన పార్టీ అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ అధ్యక్షతన కూటమి నాయకుల అత్యవసర సమావేశం కుకునూర్ జనసేన పార్టీ కార్యలయంలో జరిగింది. ఈ సమావేశ ముఖ్య కారణం ది 8 -8-2024న జరిగే ఎస్ఎంసి కమిటీ ఎన్నికలలో అభ్యర్థుల ఎంపికకు పలు సూచన చేయడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని కుక్కునూరు జనసేన పార్టీ అధ్యక్షులు యుగంధర్ తెలియజేశారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలోని 15 పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి పాఠశాలలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్గా మనవారు ఎన్నికయ్యేటట్టుగా తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎంతటి వారినైనా క్షమించమనిగ్రామ జనసేన, టీడీపీ, బీజేపీ అధ్యక్షులకు తెలిపారు. ఏ గ్రామాలలో కీలకమవుతుదో ఆ గ్రామాల పర్యటన చేస్తానని పాఠశాల అభివృద్ధి కోసం, పిల్లల చదువులు మెరుగుపరిచే విధంగా చర్యల కోసం ,పాఠశాల నిధి దొరికిన దుర్వినియోగం కాకుండా చూడడం కోసం, పాఠశాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా చైర్మన్ ,వైస్ చైర్మన్ ,సభ్యులు విధులు పని చేసే కూటమి ప్రభుత్వం నియమిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు మలిశెట్టి నాగేశ్వరరావు, కోటగిరి సత్యనారాయణ ,పిచ్చుక రాజు, గంజి రాంబాబు ,నరేష్,వనమా భాగ్యమ్మ, గరటం రమణ ,షేక్ బేగం,కుకునూర్ మురళి ,బాలాజీ, కొవ్వాడ నాగర్జున ,జనసేన పార్టీ నాయకులు మలిశెట్టి యుగంధర్ మోదుముపరుపు వెంకన్న బాబు, గంధం నాగరాజు, సమయంతుల లక్ష్మణ్ ,కుక్కునూరు సీతరామయ్య, అమరవారపు సాయి, బిజెపి నాయకులు వాడపల్లి లక్ష్మీనాచార్యులు తదితరులు పాల్గొన్నారు

## అంటూ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్



రేపల్లె ఆగస్టు 03 జనం రిపోర్టర్ : గ్రామాల్లో వంటి వ్యాధులు ప్రబలకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈ ఓ పి ఆర్ డి మల్లికార్జున రావు తెలియజేశారు శనివారం మండలంలోని బేతపూడి పంచాయతీ కి సంబంధించి ఉయ్యూరు వారి పాలెం తురకపాలెం, జాషువా నగర్ బేతపూడి గ్రామంలో చెల్లించి దోమల నివారణకు ఫాగింగ్ అని చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం మారుతున్న పరిస్థితులు దశ అంటూ వ్యాధులు ప్రబలకుండా పాగించే ఇస్తున్నామన్నారు ప్రజలు సహకరించాలని మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు వీ రి వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## జిజిహెచ్ నిజామాబాదులో సి డి పి ఓ డిచ్పల్లి వారి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు.....





నిజామాబాద్ ఆగస్టు 03 జనం రిపోర్టర్ : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సిడిపిఓ డిచ్పల్లి వారి ఆధ్వర్యంలో జిజిహెచ్ లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ,

### 9 నెలలు మోసి కన్న బిడ్డలను

పెంచడంలో తల్లి పాత్ర ప్రముఖమైనదని ,తల్లిపాలలో అద్భుతమైన శక్తి ఉంటుందని, పుట్టిన బిడ్డకు వెంటనే స్తన్యం ఇవ్వడం చాలా అవసరమని తెలిపారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 1-7 తేదీ వరకు ప్రపంచ దేశాలలో తల్లిపాల వారోత్సవాలను జరుపుకుంటారని తెలిపారు. తల్లిపాలు బిడ్డలకు పోషకాలను అందించడమే కాకుండా పసి వయసులో వ్యాధుల బారిన పడకుండా కాపాడుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి స్వర్ణలత, కోఆర్డినేటర్ రంజిత్ ,అంగన్వాడీ టీచర్లు సురేఖ, శ్రీదేవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణమాస కార్యక్రమం




ఆగస్టు 03 జనం రిపోర్టర్ : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రావణ మాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు తెలిపారు రేపల్లె ఒకటో వార్డు సీతారామాలయంలో మండల సమావేశం నిర్వహించారు వారు మాట్లాడుతూ ఆగస్టు 19 తేదీ శ్రావణ పౌర్ణమి సందర్భంగా రక్షా బంధనం కార్యక్రమం నిర్వహించాలని అనుబంధాల రక్షణ కోసం హిందూ ధర్మ రక్షణ కోసం ధర్మ రక్షాబంధన్ కార్యక్రమం19వ తేదీ నుండి 22వ వరకు గ్రామాలలో నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ ధార్మిక సమితులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు ఆగస్టు 5వ తేదీ తులసీదాస్ జయంతి హనుమాన్ చాలీసా పారాయణం 10వ తేదీ రెండవ శనివారం సత్సంగములు బాలవికాస్ శిక్షణా తరగతి నిర్వహించాలని ఈనెల 15, 29వ తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ బేరం కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమం లో గూడవల్లి కుటుంబరావు,నంబూరు వేణు, రమాదేవి ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు ...

## సారపాక ఐ టి సి పేపర్ బోర్డుకి ముడి సరుకు అయిన జామాయిల్ కర్రను ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క రేటును ఇస్తూ రైతులను మోసం చేస్తున్న కంపెనీ రా మెటీరియల్ యాజమాన్యం.



ఎటపాక **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** సారపాక నుండి ములకలపల్లి, మణుగూరు, బూర్గంపాడు మరియు కంపెనీకు తెలంగాణలో ఉన్న 50 కిలోమీటర్ల పరిధిలో కంపెనీకి వచ్చేటువంటి జామాయిల్ కర్రను రైతుల నుండి టన్ను 8000 రూపాయలకు కొంటున్నారు అలానే ఆంధ్ర ప్రాంతం అయిన కూనవరం, వి ఆర్ పురం, చింతూరు, ఎటపాక మండలాలు కూడా సారపాక నుండి 50 నుండి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి కానీ ఈ ప్రాంతం నుండి కంపెనీకి కర్ర తీసుకువెళ్తే టన్నుకు 7500 రూపాయలు ఇస్తున్నారు సారపాకకు ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చే కర్రకు తెలంగాణ కంటే 500 రూపాయలు తక్కువ ఇస్తున్నారు. కంపెనీకి కోర్ ఏరియా అయిన ఆంధ్ర ప్రాంతం నాలుగు మండలాలకి కూడా తెలంగాణలో కోర్ ఏరియాకి ఇస్తున్నట్లే టన్నుకు ఎనిమిది వేల రూపాయలను ఇవ్వాలి అని నాలుగు మండలాల జామాయిల్ కర్ర రైతులు కంపెనీ కర్ర అధికారులను డిమాండ్ చేయడం జరుగుతుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న నాలుగు మండలాలకు కూడా టన్నుకు ఎనిమిది వేల రూపాయలను ఇవ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము లేనియెడల నాలుగు మండలాల యొక్క జామాయిల్ రైతులము కంపెనీ ముందుకు వచ్చి ధర్నా చేస్తాము. జామాయిల్ కర్ర రైతులు అందరికీ ఒకటే న్యాయం జరిగేలా చూడాలి అని కంపెనీ రా మెటీరియల్ యాజమాన్యం వారికి విన్నపించుకుంటున్నాము ఇట్లు నాలుగు మండలాల జామాయిల్ కర్ర రైతులు

## ఆగస్టు 5 నుండి 9 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న " స్వచ్ఛదనం పచ్చదనం " కార్యక్రమం....

-కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలి...

-రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి. హెచ్. శ్రీకాంత్...



రామగుండం **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** ఆగస్టు 5 నుండి 9 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న " స్వచ్ఛదనం పచ్చదనం " కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు శనివారం నగర పాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు , వార్డు అధికారులు , మెప్మా ఆర్ పి లతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ .ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారం భిస్తున్న ఈ కార్యక్రమాన్ని రామగుండం నగరంలో అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ నిర్దేశించిన విధి విదానాలననుసరించి, ఐదు రోజుల కార్యాచరణ ప్రణాళికా రూపొందించినట్లు తెలిపారు. ఆగస్టు 5న. ప్రారంభ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజా ప్రతినిధులు , స్వయం సహాయక సంఘాలు , వార్డు కమిటీ సభ్యుల సహకారంతో స్వచ్ఛదనం పచ్చదనం మెరుగుపరచడం పై అవగాహనా సమావేశాలు ర్యాలీ , ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఆగస్టు 6న. త్రాగు నీటి వనరులు , వాన నీటి సంరక్షణ కు సంబందించిన పనులు , 7న. నీరు నిలిచిన గుంతలను పూడ్చడం , మురుగు నీరు నిలువ ఉండ కుండా ఏర్పాట్లు చేయడం , 8న. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారంతో జ్వర సర్వే , అంటువ్యాధుల వ్యాప్తి నివారణా కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని తెలిపారు. అలాగే పశు సంవర్ధక శాఖ సిబ్బంది సహకారంతో



కుక్కల సర్వే , మనుషులపై దాడి చేసే స్వభావం ఉన్న వీధి కుక్కలను గుర్తించి స్టెరిలైజ్ చేయడం, జంతు జనన నియంత్రణ కేంద్ర నిర్వహణ తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 9న. డ్రై డే పాటిస్తూ నివాస గృహాలతో పాటు ప్రభుత్వ సంస్థలు , ప్రభుత్వ స్థలాలను శుభ్రం చేయడం , శిధిలావస్థ కు చేరుకున్న భవనాలు , గోడలను గుర్తించి తొలగించడం, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం , మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి విజయవంతంగా నిర్వహించడానికి అందరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , సూపరిండెంట్ మనోహర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ పాల్గొన్నారు.

## సున్నం రాజయ్య పోరాట స్ఫూర్తితో ఆదివాసి హక్కులు కోసం పోరాడాలి



రాజవొమ్మంగి **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** ఆదివాసి పోరాట యోధుడు,ఆదివాసి ముద్దుబిడ్డ,భద్రాచలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ సున్నం రాజయ్య స్ఫూర్తితో గిరిజన హక్కులకై పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, గిరిజనసంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, అన్నారు,సున్నం రాజయ్య 4వ వర్ధంతి వేడుకలు సీపీఎం మండల నాయకులు పి పాపారావు అధ్యక్షతన రాజవొమ్మంగి గ్రామంలోని స్థానిక ప్రజాసంఘాలు కార్యలయం లో శనివారం నిర్వహించారు,రాజయ్య చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఆదివాసీ సంఘాల ఈ సందర్భంగా సీపీఎం నాయకులు కొండ్ల సూరిబాబు,కె జగన్నాధం తదితరులు మాట్లాడుతూ, సున్నం రాజయ్య విద్యార్థి దశలోనే గిరిజన ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై అధికారులపై మిలిటెంట్ పోరాటాలు చేశారని,భద్రాచలం మాజీ శాసన సభ్యులు ముర్ల యర్రయ్యరెడ్డి కుంజా బొజ్జి గార్ల వారసత్వాన్ని కొనసాగించే విధంగా తన చివరి శ్వాస వరకు పేద ప్రజలు,ఆదివాసుల కోసం పోరాడారని గుర్తు చేశారు, అదేవిధంగా తునికాకు బోనస్ అలాగే అధిక ధర చెల్లించాలని,పోలవరం నిర్వాసితుల తరపున పోరాటాలు చేసి, నిర్వాసితులను సంఘటితం పరచడం కోసం వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన ఘనత రాజయ్యదని అన్నారు,అలాగే ఏజన్సీ ప్రాంతంలోని నివసిస్తున్న ఆదివాసి ప్రజానికానికి అండగా వారి హక్కుల రక్షణ కోసం వాటి అమలు కోసం ప్రజా పోరాటాలు చేస్తూనే , అసెంబ్లీలో సైతం గలం వినిపించిన వ్యక్తి సున్నం రాజయ్య అని కొనియాడారు,వారి ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి ఆదివాసి యువత,ఆదివాసుల ఉనికి, అస్తిత్వం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు పాండవుల సత్యనారాయణ,పొత్తూరు సత్యనారాయణ, రాంబాబు,ఎం రమేష్, రామరాజు ,టి శ్రీను పాల్గొన్నారు.

# ఏఐటీయుసి పోరాటం వల్లనే సింగరేణి లో ఏడవ దపా గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి...

గుర్తింపు పత్రం కోసం ఏఐటియుసి పై కార్మిక సంఘాల వ్యాఖ్యలు సరైనవి కావు....

గుర్తింపు పత్రం లేకుండా యాజమాన్యం చట్టబద్ధమైన సమావేశాలు నిర్వహించదు....

కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే జేసిసి, స్ట్రక్చర్ సమావేశాలు జరగాలి....

ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్....





రామగుండం **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** సింగరేణి లో కార్మికుల భవిష్యత్తు కోసం, సంస్థ మనుగడ కోసం కొత్త మైన్స్ రావాలని కేంద్ర ప్రభుత్వం తో ఏఐటియుసి కొట్లాడుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ పేర్కొన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే వన్ ఇంక్లయిన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ. సింగరేణి లో కార్మికుల భవిష్యత్తు కోసం, సంస్థ మనుగడ కొనసాగాలంటే కొత్త మైన్స్ రావాల్సి ఉందని, కాని కేంద్ర ప్రభుత్వం కొత్త మైన్స్ ను సింగరేణి కి ఇవ్వకుండా 2015 లో ఎం.ఎం.డి.ఆర్ చట్టాన్ని తీసుకవచ్చి వేలం ద్వారా ప్రైవేటు వారికి ఇస్తుందని ఆయన అన్నారు. జూలై 21 న హైదరాబాద్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 60 గనుల ను వేలం వేసేందుకు ప్రక్రియను ప్రారంభించారని, ఇందులో తెలంగాణ కు చెందిన మంచిర్యాల జిల్లా లోని శ్రావణ్ పల్లి మైన్ ఉందని ఆయన అన్నారు. శ్రావణ్ పల్లి మైన్ ను వేలం వేయకుండా సింగరేణి కి ఇవ్వాలని, ఏఐటియుసి యూనియన్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ లో ఉన్న నూతన బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణి కి ఇవ్వాలని మూడు దశల్లో ఏఐటియుసి పోరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంటు లో సింగరేణి ని ప్రైవేటీకరణ చేయమని ప్రకటన చేస్తూ, కొత్త గనులు ప్రైవేటు వారికి ఇచ్చేందుకు చర్యలు ప్రారంభించిందని ఆయన ఆరోపించారు, బొగ్గు గనులను సింగరేణి కి ఇవ్వకుండా ప్రైవేటు వారికి ఇవ్వడం వల్ల ప్రైవేటీకరణ కాకుండా ఏమంటారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ లో ఉన్న నూతన బొగ్గు గనులను సింగరేణి కి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసినా యాజమాన్యం, గత ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని అనేక పోరాటాలు చేయడం జరిగిందని, తుదకు కోర్టు లో ఏఐటియుసి కేసు వేయడం వల్ల సింగరేణి లో ఏడవ దపా గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో ఏఐటియుసి ఘన విజయం సాధించి గుర్తింపు సంఘంగా గెలిచినప్పటికిని యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పత్రం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఏడు నెలల గడిచినా ఏఐటియుసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్మికుల ముఖ్యమైన సమస్యలను పరిష్కారం కావాలంటే జేసిసి స్ట్రక్చర్ సమావేశాలు యాజమాన్యం ఏర్పాటు చేయాలని, గుర్తింపు పత్రం ఇవ్వకుండా సమావేశాలు జరుపకుండా సమస్యలు ఎట్లా పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. కొన్ని కార్మిక సంఘాలు కాలపరిమితి రెండు సంవత్సరాలు ఉండాలని అంటున్నాయని, గతంలో నాలుగు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల దాకా గుర్తింపు సంఘంగా టిబిజికెఎస్ ఉన్నప్పుడు రెండు సంవత్సరాలు ఉండాలని ఎందుకు అడగలేదని, ఒక్కసారైనా ప్రెస్ మీట్ పెట్టి చెప్పారా అని ఆయన ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాల కాలపరిమితి ఉండాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందని అందుకు ఏ పోరాటమైన చేస్తామని ఆయన అన్నారు. ఇతర సంఘాలు గుర్తింపు లో ఎన్ని సంవత్సరాలు ఉన్నా సప్పుడు చేయని సోదర సంఘాల నాయకులు ఏఐటియుసి గెలిస్తే రెండు సంవత్సరాలు కాలపరిమితి ఉండాలని అనడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి నాలుగు సంవత్సరాల కాలపరిమితి తో గుర్తింపు పత్రం ఇచ్చి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లాభాల్లో వాటా 35 శాతం చెల్లించాలని, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించిన సిబ్బంది కి మస్టర్ ఇవ్వాలని, 190/240 మస్టర్ లు పూర్తి చేసిన బదిలి వర్కర్స్ కు జనరల్ మజ్దూర్ లుగా మార్చాలని యాజమాన్యం కు లేఖలు రాయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధి కోసం, కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక యూనియన్ ఏఐటియుసి మాత్రమేనని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అబద్ధపు వార్తలను నమ్మవద్దని ఆయన కార్మికుల కు సూచించారు. కార్మికులకు వాస్తవ విషయాలను ఏఐటియుసి నిరంతరం తెలియజేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ మాట్లాడుతూ జిడికె వన్ ఇంక్లైన్ లో విధులకు హాజరు కావడానికి వస్తున్న జనరల్ మజ్దూర్ బైర శ్రీనివాస్ శుక్రవారం మంచిర్యాల జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని, అతని మరణం పట్ల ఏఐటియుసి సంతాపం వ్యక్తం చేస్తూ, అతని కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. విధులకు హాజరయ్యేందుకు వచ్చే కార్మికులు తొందర గా రావాలనే ఆత్రుతతో రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, వారి కుటుంబ సభ్యులు పెద్ద దిక్కును కోల్పోతున్నారని, కనుక కార్మికులు తొందర పడకుండా వాహనాలను స్పీడుగా నడపకుండా మెల్లగా ముందుగా వచ్చే విధంగా రావాలని ఆయన కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచి కోశాధికారి ఎస్ వెంకట్ రెడ్డి, పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, జిడికె 2వ ఇంక్లైన్ పిట్ సెక్రటరీ పర్లపెల్లి

# నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి .....

-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క...

-రాబోయే 3 నెలలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి....

-ఎల్ .ఆర్.ఎస్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం....





రామగుండం **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :**రాష్ట్రంలో క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి భూపాల్ పల్లి జిల్లా ఐడిఓసి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధానం పై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి,




న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు, చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని , వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని , దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తుల ఆమోదించి సదరు భూముల క్రమబద్ధికరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్.ఆర్.ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వివరాలు సమర్పించాలని అన్నారు.ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ముందుగా సిజిజి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫీల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్ లతో చెక్ చేసి 2 లక్షల 5 వేల 562 దరఖాస్తులను గుర్తించి సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్క్రూటీనీ కోసం పంపామని పేర్కొన్నారు.ఎల్.ఆర్.ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ ,నాలా,చెరువులు ,హెరిటేజ్ బిల్డింగ్ ,డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని , ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్య వేక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశలో సదరు దరఖాస్తులు స్థానిక సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదిస్తారని, వెంటనే ఎల్.ఆర్.ఎస్ సంబంధించిన ఫీజు జనరేట్ అవుతుందని దీనిని దరఖాస్తుదారులకు తెలియజేయాలని, ఎల్.ఆర్.ఎస్ ఫీజు చెల్లించిన తర్వాత మూడో దశకు దరఖాస్తులు వెళ్తాయని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశ పూర్తి చేసిన దరఖాస్తులలో నుంచి 1% దరఖాస్తులను యాదృచ్ఛికంగా డిప్యూటీ తహసిల్దార్ కి పంపి క్రాస్ చెక్ చేయాలని, ఈ ప్రక్రియ పక్కాగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మూడవ దశలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , హైదరాబాద్ జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ పరిధిలోని సిటీ ప్లానర్స్ డైరెక్టర్స్ పరిశీలించి ధ్రువీకరిస్తారని, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామపంచాయతీలలోని దరఖాస్తులను సైతం అదనపు కలెక్టర్ ధ్రువీకరిస్తారని, అదనపు కలెక్టర్ ధ్రువీకరణతో ఎల్.ఆర్.ఎస్ ప్రో సీడింగ్ జారీ అవుతాయని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్.ఆర్.ఎస్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి జిల్లా మండల మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్ కింద ఉన్న దరఖాస్తులను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆదేశగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మహిళలకుఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో వీల్ చైర్ అందచేత

కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 03 జనం రిపోర్టర్ :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన దివ్యాంగులు ఉపకరణముల గుర్తింపు శిబిరంలో గండేపల్లి మండలంజెడ్ రాగంపేట గ్రామానికి చెందిన కొమల్లపల్లి నాగవల్లి ప్రమాదానికి గురై మంచానికే పరిమితమయ్యాని ఆమెకు వీల్ చైర్ అవసరమని అత్యవసరంగా ఆమెకు వీల్ చైర్ అవసరమని ఎమ్మెల్యే కు విన్నవించగా ఈరోజు ఆమెకు వీల్ చైర్ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ వెంటనే స్పందించి ఏర్పాటుచేసిన వీల్ చైర్ కాకినాడ జిల్లా జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సహకార సంస్థ సహాయ సంచాలకులు పాటశెట్టి నారాయణమూర్తి, కాకినాడ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జగ్గంపేట ఎంపీడీవో వసంత్ కుమార్ కొత్త వీల్ చైర్ ఆమె భర్త సాంబశివుడికి అందజేయడం జరిగింది. ఈరోజు జరిగిన దివ్యాంగుల ఉపకరణాల శిబిరంలో బ్యాటరీ చార్జింగ్ సైకిల్ 87, మూడు చక్రంల సైకిల్ లు 36, వీల్ చైర్స్ 67, చంక కర్రలు66, శ్రవణ యంత్రములు 50, కృత్రిమ అవయవాలు 22 కాలిపర్స్01, బ్లైండ్ స్టిక్స్ 21, వాకింగ్ స్టిక్స్02 మొత్తం 352 ఉపకర్ణములకు రిజిస్ట్రేషన్లు నిర్వహించడం జరిగింది.



# దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, ఆగస్టు 03 జనం రిపోర్టర్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అల్మో సంస్థ సహకారంతో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం జిల్లా దివ్యాంగుల వయోవృద్ధుల సహకార సంస్థ సహాయ సంచాలకులు పాఠం శెట్టి నారాయణమూర్తి పర్యవేక్షణలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ శిబిరంలో దివ్యాంగులకు అవసరమైన బ్యాటరీ ట్రై సైకిల్స్, ట్రై సైకిల్స్, సంఖకర్రలు, శ్రవణ యంత్రాలు, కృత్రిమ కాళ్లు తదితర ఉపకరణాలు, ఆర్టీసీ బస్సు పాస్ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. క్యాంపులో పాల్గొన్న దివ్యాంగులు అందరికీ భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజవర్గంలోని సామాజిక సేవా దృక్పథంతో రాష్ట్రంలోని అన్ని రకాల దివ్యాంగులకు చేయూతనివ్వాలి అనే సంకల్పంతో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3000 రూపాయలను పెన్షన్ 6000 రూపాయలు చేయడమే కాకుండా మంచంపై ఉన్న వారికి 10,000 నూటికి నూరు శాతం వికలాంగత్వం ఉన్నవారికి 15000 కూడా అందించడం జరిగిందని ఈరోజు దివ్యాంగుల ఉపకరణాల నిమిత్తం జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో శిబిరం ఏర్పాటు చేసి వారికి కావలసిన ఉపకరణాలు బ్యాటరీ ట్రైసైకిళ్లు ట్రై సైకిల్లు, శ్రవణ యంత్రాలు, కృత్రిమ కాళ్లు వంటి దివ్యాంగులకు ఉపయోగపడే ఉపకరణాలు అందించేందుకు ఈ కార్యక్రమం తీసుకున్నామని వీరందరికీ తగిన పరీక్షలు చేసి వారికి కావలసిన ఉపకారణములు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తొందరలోనే వారికి అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, అత్తులురి నాగబాబు, జడ్పిటిసి వమ్మి బిందు మాధవి, ఎస్సీ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర ఉమా మనోవికాస కేంద్రం డైరెక్టర్ పెద్దిరెడ్డి, జీను మణి బాబు, జగ్గంపేట ఎండిఓ వసంత్ కుమార్, కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం....

## - మండల గ్రామ పంచాయతీ అధికారి బైరి వేణుమాధవ్...



రామగుండం ఆగస్టు 03 జనం రిపోర్టర్ : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని అంతర్గాం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో అంతర్గాం మండల ప్రత్యేక అధికారి రఫూఖాన్ అధ్యక్షతన, పెద్దపల్లి జిల్లా కలెక్టర్, ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి రఫూ ఖాన్ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ అంతర్గం కార్యాలయంలో స్వచ్ఛధానం, పచ్ఛధానం కార్యక్రమంపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రఫూఖాన్, అంతర్గాంప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ కిరణ్ లు మాట్లాడుతూ 5వ. తేది నుండి జరిగే స్వచ్ఛధానం, పచ్ఛదానం కార్యక్రమంపై సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రతిరోజు గ్రామ కార్యదర్శులు గ్రామంలోని వాడవాడ తిరుగుతూ, గ్రామ సమస్యలు తెలుసుకుంటూ ప్రతిరోజు వాడల్లో పరిశుభ్రతను పాటిస్తూ, ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు ఎవరి విధులను వారు సక్రమంగా నిర్వహించాలని వివిధ శాఖల వారికి తెలిపారు. ఈకార్యక్రమంలో అంతర్గాం మండల ప్రత్యేక అధికారి రాఫ్ ఖాన్ అంతర్గాం మండల గ్రామ పంచాయతీ అధికారి బైరి వేణుమాధవ్, అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ కిరణ్ ,హెల్త్ అసిస్టెంట్ సురేష్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అంతర్గాం మండల ఏపీవో రమేష్, ఏపిఎం, ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్స్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొని

## శుభాకాంక్షలు తెలియజేసిన నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ఆగస్టు 03 జనం రిపోర్టర్ : శనివారం నాడు గురునానక్ కాలనీ ఎంపీ కార్యాలయంలో నందిగామ నియోజకవర్గ తెదేపా శ్రేణులతో కలసి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) పుట్టినరోజు వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి శివనాథ్ చిన్ని కు శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు తంగిరాల సౌమ్య.

# నిజాయితీ చాటుకున్న నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసులు



నిజామాబాద్ ఆగస్టు 03 జనం రిపోర్టర్ : ఈ రోజుల్లో ఏ బ్యాగు కనిపించినా అందులో ముఖ్యంగా డబ్బులు కనిపిస్తే వెంటనే వాటిని మాయం చేసి వారు ఉన్నారు అలా కాకుండా ఒక మహిళ తమ అవసరాల నిమిత్తం డబ్బులను బ్యాగ్ లో పెట్టుకొని వెళ్తుండగా ఆ బ్యాగు మిస్ కావడంతో అక్కడనే ఉన్న ట్రాఫిక్ పోలీసులు గమనించి నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి ఆధ్వర్యంలో మంజుల అనే మహిళ కు ఆ బ్యాగును అప్పగించడం జరిగిందని ట్రాఫిక్ ఏసిపి తెలిపారు ఏఎస్ఐ బీబీ రాజు, ఎం స్వామి గౌడ్ హెడ్ కానిస్టేబుల్, ఎం శేఖర్ బాబు పిసి, మరియు పాయింట్ డ్యూటీ కానిస్టేబుల్ ఎండి ఫైయజుద్దీన్పి పిసి, నిజాయితీని చాటుకున్న ట్రాఫిక్ సిబ్బందిని ట్రాఫిక్ ఏసిపి మరియు ట్రాఫిక్ సిఐ అభినందించారు.

# ప్రశాంతంగా వికారాబాద్ మున్సిపల్ సాధారణ సమావేశం..!!

## -41 అంశాలతో కూడిన ఎజెండాను ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్ సభ్యులు.. కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు..!!

## -వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!





వికారాబాద్ జిల్లా ఆగస్టు 03 జనం రిపోర్టర్ : వికారాబాద్ పట్టణంలోని పరిధిలోని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన కౌన్సిల్ సభ్యులు 41 అంశాలతో కూడిన ఎజెండాను ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే మున్సిపల్ లోని వివిధ వార్డులలో ఉన్న సమస్యలను చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడంతో పాటు పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్య సమస్యలపై సలహాలు, సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. మున్సిపల్ సాధారణ సమావేశం అనంతరం చైర్ పర్సన్ చాంబర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్ పర్సన్ మంజుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి మరియు వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ మున్సిపల్ ను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు. పట్టణ అభివృద్ధి పట్ల సుదీర్ఘ సమయం చర్చించి సహకరించిన కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు అందరికీ చైర్ పర్సన్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా ఈనెల ఆగస్టు 5వ తారీఖు నుంచి ఆగస్టు 9వ తారీకు వరకు ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చైర్ పర్సన్ వెల్లడించారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి, కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మూడు దశాబ్దాల కల సాకారం అయ్యింది.



మొగల్తూరు,ఆగస్టు 03 జనం రిపోర్టర్ : ఎస్సీ వర్గీకరణ కోరుతూ మూడు దశాబ్దాలుగా చేస్తున్న పోరాటం ఫలితం దక్కిందని రాష్ట్ర ఎం ఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి కారుమంచి జీవరత్నం పేర్కొన్నారు. శనివారం మొగల్తూరులోని గుబ్బల నాగ రాజు కాంప్లెక్సో నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా అనేక పోరాటాలు చేశామని పోలీస్ లాఠీ దెబ్బలు ఉద్యమాల్లో తినాల్సి వచ్చిందన్నారు. సుప్రీంకోర్టు న్యాయాన్ని బతికించిందన్నారు. ఇందుకు పూరి బిగా పోరాటం చేసిన మందా కృష్ణ మాదిగ, ప్రధాని మోది, ముఖ్యమంత్రి చంద్రబాబుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సుప్రీం తీర్పు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణను అమలు చేసి తక్షణమే బ్యాగ్ లాగ్ పోస్టులు వేయాలని, ప్రయివేట్ రంగంలోనూ తమకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జేమ్స్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శెట్టిం ఝాన్సీ, మండల అధ్యక్షుడు బాలం శ్రీను, తెన్నేటి శేఖర్, సిర్రా జయరాజు మూటూరి గంగాజలం పాల్గొన్నారు.

# తునికాకు సేకరణ కట్ట కూలీ చెల్లించండి

## - సిపిఎం ఆధ్వర్యంలో ఆదివాసీల వినతిపత్రం



ఎటపాక ఆగస్టు 03 జనం రిపోర్టర్ : 2024 సీజన్ తునికాకు సేకరణ కట్ట డబ్బులు చెల్లించాలని సిపిఎం ఆధ్వర్యంలో తునికాకు కార్మికులు నెల్లిపాక రేంజ్ ఆఫీసర్ కు వినతి పత్రం సమర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి ఐ వి మాట్లాడుతూ ఉపాధి హామీ డబ్బులు రాక, తునికాకు సేకరణ కట్ట కూలీ రాక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, కావున తక్షణమే పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని రేంజ్ ఆఫీసర్ ను కోరారు. 2012 నుండి పెండింగ్లో ఉన్న తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని కోరారు. దీనికి అధికారులు స్పందిస్తూ పది రోజుల్లో పూర్తి బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు కాకా అర్జున్ దొర, బుద్దుల భద్రయ్య, ఇరపా సత్యం, తునికాకు కార్మికులు పాల్గొన్నారు.

# తప్పి పోయిన వ్యక్తిని కాపాడిన పోలీసులు



నందలూరు, ఆగస్టు 03 జనం రిపోర్టర్ : అడవిలో తప్పిపోయిన వ్యక్తిని కాపాడి కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు ఎస్ ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ పెనగలూరు మండలం, నారాయణ నెల్లూరు గ్రామానికి చెందిన తోట హరిబాబు ఈనెల రెండవ తేదీ సౌమ్యనాథ స్వామి ఆలయానికి వచ్చి తిరిగి ఇంటికి రాకపోవడంతో, హరి బాబు బంధువులు స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేయడంతో తనతో పాటు రవితేజ, దిలీప్ వెళ్లి గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు. నందలూరు గ్రామపంచాయతీ ఈదరపల్లె గ్రామ శివారులలో హరి బాబుకు చెందిన మోటార్ సైకిల్ కనిపించడంతో అక్కడి నుండి వెతుకుతూ వెళ్ళగా సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న అడవిలో హరిబాబును గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగిందని అన్నారు.

# సున్నం రాజయ్య ఆశయాలను సాధిస్తాం.



ఎటపాక ఆగస్టు 03 జనం రిపోర్టర్ : అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య 4వ వర్ధంతి సభ ఎర్రబోరు లో ఇరప సత్యం అధ్యక్షతన జరిగింది. తొలుత సున్నం రాజయ్య చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి ఐ వి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలను కాపాడుతూ ప్రజలందరి కోసం నిరంతరం కష్టపడి పనిచేశారని, సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధి అంటే ఎలా ఉండాలో నిరూపించిన వ్యక్తి సున్నం రాజయ్య గారు అని కొనియాడారు. ముంపు వలన అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు రాత్రనక పగలనకా సేవలు చేస్తూ ప్రభుత్వం మెడలు వంచి అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేసేవారని ఆయన గుర్తు చేశారు. సున్నం రాజయ్య స్ఫూర్తితో ప్రజా సేవ చేస్తూ, పార్టీని బలోపేతం చేయడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకా అర్జున్, పి.బాలకృష్ణ, బుద్దుల భద్రయ్య, జి హుస్సేన్, సోయం వీరమ్మ, పొడియం రత్తమ్మ, బండారు స్టాలిన్, నూతలపాటి సుధాకర్, తోట శ్రీను, పసుపులేటి ప్రవీణ్, తాటి అశోక్, పి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం



నందలూరు, ఆగస్టు 03 జనం రిపోర్టర్ : తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని టిడిపి రాష్ట్ర బీసీ నాయకులు తాటి సుబ్బరాయుడు పేర్కొన్నారు. నాగిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ అరవపల్లి అంగనవాడి కేంద్రం నందు శనివారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి పాలు తాగితే ఆరోగ్యంగా, తెలివిగా ఉంటారని, రోగ నిరోధక శక్తి పెరిగి తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి మల్లేశ్వరి, పీహెచ్ఎన్ శైలజ, అంగనవాడి టీచర్ విజయలక్ష్మి, ఆయా లలిత, తల్లులు, బిడ్డలు పాల్గొన్నారు.

# ఘనంగా సుగవాసి పుట్టినరోజు వేడుకలు



నందలూరు, ఆగస్టు 03 జనం రిపోర్టర్ : తెలుగు దేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం పుట్టినరోజు వేడుకలను శనివారం నందలూరులో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయసాగర్, మాజీ జడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, చామంచి పెంచలయ్య, ఉప్పు శెట్టి సుధీర్, మౌల, మా భాష, అరిగెల దినేష్, ఉప్పు శెట్టి రెడ్డయ్య, మోడపోతుల రాము, చక్రాల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో గంటపాటు స్పోర్ట్స్ పీరియడ్..!!



వికారాబాద్ జిల్లా ఆగస్టు 03 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రతిరోజూ గంటపాటు క్రీడల పీరియడ్ ఉండేలా విద్యా శాఖకు ఆదేశాలిస్తామని శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గ్రామాల్లోని క్రీడాప్రాంగణాలను వినియోగంలోకి తెచ్చి, ఆగస్ట్ 15, జనవరి 26న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలపోటీలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని, నిత్యం గంట స్పోర్ట్స్ పీరియడ్ పెట్టాలని ఎమ్మెల్సీలు ఆయన దృష్టికి తేవడంతో ఈ ప్రకటన చేశారు...

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

మొగల్తూరు,ఆగస్టు 03 జనం రిపోర్టర్ : కాళీపట్నం తూర్పు పంచాయతీలో 216 జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. ఏఎస్ఐ కె.సత్యనారాయణ తెలి పిన వివరాలు ప్రకారం భీమవరం మండలం నాగిడిపాలెం పంచాయతీ రెడ్డి చెరువు గ్రామానికి చెందిన పొన్నమండ ఐరావతి (70) అనే వృద్ధురాలు చిన్నగొల్లపాలెంలోని తన కుమార్తె ఇంటికి నడుచుకుంటూ వెళ్ళుతోంది. కాళీపట్నం తూర్పు పంచాయతీలోని జాతీయ రహదారిపై నడుస్తున్న ఈవృద్ధురాలిని గుర్తుతె లియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు నాలుగవ కుమార్తె మోకా సావిత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ సత్యనారాయణ తెలిపా రు.

# పి ఎం ఎన్ ఆర్ ఎఫ్ అందజేత..

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి



జూలపల్లి,ఆగస్టు 03 జనం రిపోర్టర్ : వడుకాపూర్ గ్రామానికి చెందిన గుమ్మడి లక్ష్మణ్ కీ ఇటీవల అనారోగ్య కలగడం మూలాన లివర్ మార్పిడి తప్పదని డాక్టర్లు సూచించడం తో వీరి అనారోగ్యం సమస్యను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ దృష్టి కీ తీసుకెళ్లగా వారి చొరవతో మంజూరు అయినా మూడు లక్షల పి ఎం ఎన్ ఆర్ ఎఫ్ లెటర్ ని సురేష్ రెడ్డి లక్ష్మణ్ కీ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు...ఈ సందర్బంగా లక్ష్మణ్ కుటుంబ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి కి కృత్జ్ఞతలు తెలియజేశారు...ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు గుమ్మడి శ్రీనివాస్, తీగల అశోక్ గౌడ్ పాల్గొన్నారు....

# మక్కాన్ సింగ్ సేవ సమితి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభించిన చైర్మన్ మనాలి ఠాకూర్.....



రామగుండం ఆగస్టు 03 జనం రిపోర్టర్ : పాలకుర్తి మండలం ఎల్కలపల్లి, గుంటూరుపల్లిలి గ్రామాల్లో మక్కాన్ సింగ్ సేవ సమితి ఆధ్వర్యంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ చేతుల మీదుగా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది.అనంతరం మక్కాన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ మాట్లాడుతు. మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతిఒక్కరికి ఉపాధి కల్పించే దిశగా ముందుకు వెళ్తున్నాం, అదే క్రమంలో ఈ రోజు పాలకుర్తి మండలం ఎల్కలపల్లి , గుంటూరుపల్లి, గ్రామాల్లో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు వినియోగించుకోని, స్వయం ఉపాధి వైపు అడుగు వేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, భారీఎత్తున గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అంతర్గాం మండల రెవెన్యూ అధికారికి శాలువతో సన్మానం....

## అంతర్గాం వీవింగ్, స్విమ్మింగ్ మిల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు...



రామగుండం ఆగస్టు 03 జనం రిపోర్టర్ :పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని అంతర్గం రెవెన్యూ మండల అధికారి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, వారిని అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, లోకల్ స్విమ్మింగ్, వీవింగ్ మిల్లు అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లోకల్ స్విమ్మింగ్ మిల్లు అధ్యక్షులు మేడారం శంకర్ మాట్లాడుతూ. నూతనంగా అంతర్గాం మండల రెవెన్యూ అధికారి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి మా కార్మిక సంఘం తరపున అలాగే కాంగ్రెస్ పార్టీ పక్షాన శాలువతో సన్మానించడం జరిగిందని అంతర్గాం స్పిన్నింగ్, వివింగ్ మిల్ అధ్యక్షులు మేడారం శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ వివి అధ్యక్షులు మేడారం శంకరయ్య ,వీవింగ్ సిమ్మింగ్ మిల్ ప్రధాన కార్యదర్శి బొడ్డు లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు గజ్జల నాగరాజ్ గొర్రె చందు, కాంపెల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బండారుపల్లి రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి



ములుగు ఆగస్టు 03 జనం రిపోర్టర్ : బండారు పల్లి ఆగస్టు 3 శనివారం రోజున ములుగు మండలం లోని బండారు పల్లి లో బండారుపల్లి రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మంత్రి సీతక్క తరగతి గదులు తిరిగి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు డర్మెంటరీ హాల్ ను వంట గదిని పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ మూడు రోజుల క్రితం పాము కాటు కాటికి గల కారణాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవడం జరిగిందని ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉన్నాయా లేవా అని తెలుసుకొని విద్యార్థులు రాత్రి వేళల బయటకు రావద్దని విద్యార్థులు ధైర్యంగా ఉండాలని మంత్రి అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థుల యోగ క్షేమాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని మంత్రి అన్నారు త్వరలోనే సంభందిత అధికారులతో మాట్లాడి చుట్టూ ప్రహరీ గోడ మరియు డైనింగ్ హాల్ లో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణం పనులు చేపట్టే విధంగా చొరవ చూపుతనని అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తిరుమల వసతి గదుల్లో ఎలుకల సంచారం'

### మాట్లాడుతున్న ఈవో శ్యామలరావు



తిరుమల, : తిరుమలలోని వసతి గదుల్లో ఎలుకల సంచారం ఎక్కువగా ఉందని, గదిలో ఉంచిన శ్రీవారి ప్రసాదాలను అవి తింటున్నాయని చిలకలూరిపేటకు చెందిన భక్తుడు లక్ష్మణ్ తితిదే ఈవో జె.శ్యామలరావుకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం స్థానిక అన్నమయ్య భవనంలో తితిదే డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. భక్తుల ఫిర్యాదులకు ఈవో సమాధానాలిచ్చారు. శ్రీనివాసమంగాపురం నుంచి శ్రీవారి మెట్టుకు ఉచిత బస్సు ప్రయాణ సమయాలు, తిరుమలలో ఉచిత బస్సులు ఏయే మార్గాల్లో ప్రయాణిస్తున్నాయనే విషయాన్ని డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని కడపకు చెందిన భాస్కర్ కోరారు. తిరుత్తణిలో తితిదే స్థలం ఆక్రమణకు గురవుతోందని నగరికి చెందిన నాగరాజన్ ఫిర్యాదు చేశారు. శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదని తెలంగాణకు చెందిన రాజేష్ చెప్పారు. తొమ్మిది నెలల క్రితం తితిదేలో ఏఈఈ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేశారని ఇంతవరకు రాత పరీక్ష నిర్వహించలేదని తిరుపతికి చెందిన దేవానంద్ ఫిర్యాదు చేశారు. వీటన్నింటికీ ఈవో స్పందించారు.

## మంచినీటి చేప.. సాగరంలో కాపురం!




పరిస్థితులకు తగ్గట్టుగా తనను తాను మలుచుకుంటున్న వైనం'జలేబీ'లో వచ్చిన మార్పులపై పరిశోధకుల ఆశ్చర్యం జలేబీ(తిలాపియా) చేపకు దేశంలో ఉన్న డిమాండ్ అంతాఇంతా కాదు. ఎక్కువ మంది ఇష్టపడే మీనాల్లో ఇది కూడా ఒకటి. వ్యాపారులు దీన్ని 'పేదోడి చేప' అంటుంటారు. చౌకగా దొరకడం, ఎక్కువ ప్రొటీన్లు ఉండటంతో ఇష్టంగా తింటు ంటారు. ప్రజాదరణ పొందిన ఈ చేప కేవలం మంచినీటిలో మాత్రమే విరివిగా దొరుకుతుంది. చెరువులు, కుంటలు, నదులు, చిత్తడినేలల్లో కని పిస్తుంటుంది. ఇప్పుడది సముద్రంలో సైతం ఈదుకుంటూ వెళ్తోంది. అక్కడే ఆవాసాలు ఏర్పరచుకుంటోంది. సంతానం పెంచుకుంటోంది. ఈ పరిణామంపై పరిశోధకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులోని రామనాథపురం జిల్లా దేవీపట్టిణం సమీపంలోని బంగాళాఖాతం పాక్ జలసంధిలో ఇవి కనిపించడమే ఇందుకు కారణం.

### పాక్ జలసంధిలో చురుగ్గా..

మదురై కామరాజర్ యూనివర్సిటీలోని మెరైన్ అండ్ కోస్టల్ స్టడీస్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ముత్తుసామి ఆనంద్ ఈ పరిశోధన చేశారు. ఆయనతో పాటు ఇదే యూనివర్సిటీకి చెందిన ఎన్విరాన్‌మెంటల్ అండ్ నేచురల్ రిసోర్సెస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ కణ్ణన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీకి చెందిన స్వర్ణేంద్ర, సౌమిలీపాల్ పాల్గొన్నారు. దేవీపట్టిణం బీచ్‌లో మూడు ప్రాంతాల్ని ఎంపిక చేసుకుని నమూనాలు సేకరించగా వారికి పాక్ జలసంధిలో గుంపులుగా జలేబీ చేపలు దొరికాయి. సముద్రంలో 2మీ నుంచి 5మీ లోతు వరకు సంచరిస్తుండటాన్ని గమనించారు. ఇవి 14సెం.మీ నుంచి 23సెం.మీ పొడవుతో ఉన్నాయి. ఆడచేపలు, మగచేపలు కూడా దొరకడంతో అవి తమ సంతతి పెంచుకుంటున్నట్లు గుర్తించారు. వైగయ్ నది నుంచి సముద్రంలోకి వచ్చి ఉండొచ్చని పరిశోధకులు అంచనా వేస్తున్నారు.

### సముద్ర జీవులకు ముప్పు..

ఈ చేపల గురించి ల్యాబ్‌లో చేపట్టిన పరిశోధనల్లో ఆసక్తికర అంశాలు వెలుగుచూశాయి. మంచినీరు, ఉప్పునీరు.. ఇలా తన చుట్టూ ఉన్న పరిసరాల్ని బట్టి ఈ చేప తనను తాను మార్చుకుని అలవాటుపడుతోందని తెలుసుకున్నారు. వీటి పొట్టలో ఉన్న ఆహారం ఏమిటని పరిశీలిస్తే.. సముద్రంలో మృదు జీవులైన కోపెపాడ్స్, మొలస్క్, చిన్న ప్లాంక్‌టన్స్, పాలీచెట్ పురుగులను తింటూ ఇవి బరువు పెరుగుతున్నాయని గుర్తించారు. ఈ చేపల ఉద్ధృతి సముద్రంలో ఇలాగే పెరుగుతూ పోతే.. వాటికి ఆహారంగా మారే సముద్రజీవులకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని ప్రొఫెసర్ ఆనంద్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై మరిన్ని పరిశోధనలు అవసరమని ఆయన పేర్కొన్నారు.

## వ్యాపారులకు సీఎం రేవంత్‌రెడ్డి గుడ్‌న్యూస్



హైదరాబాద్ నగరంలో కొద్ది రోజులుగా పోలీసులు కఠిన నిబంధనలు పాటిస్తున్నారు. రాత్రి 11 గంటల వరకు మాత్రమే దుకాణాలు, హోటళ్లు తెరిచి ఉండేలా చూస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే సీరియస్‌గా వ్యవ హరిస్తున్నారు. వరుస నేర సంఘ టనలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ఈ చర్యలు తీసు కుంటున్నారు. అయితే.. వ్యాపార కార్యకలాపాలను 11 దాటి నిర్వహించిన వారిపై కేసులు కూడా నమోదు చేశారు. ఎవరైనా రోడ్లపైకి వచ్చి తిరిగితే కఠినంగా వ్యవహరించారు. క్షేత్రస్థాయిలో పోలీసుల తీరుపై వ్యాపార వర్గాలు, రాజకీయ పార్టీల నుంచి వ్యతిరేకత వచ్చింది. దాంతో.. శుక్రవారం శాసనసభలో ఇదే విషయంపై చర్చకు వచ్చింది. దాంతో సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. వ్యాపారులకు శుభవార్త చెప్పారు. అర్ధరాత్రి ఒంటిగంట వరకు నగరంలో దుకాణాలు తెరిచే ఉండొచ్చని వ్యాపార వర్గాలకు తీపి కబురు చెప్పారు. అలాగే ఉస్మానియా కొత్త భవనంపై కూడా కీలక ప్రకటన చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. గోషామహల్ స్టేడియంలో 30 ఎకరాల్లో కొత్త ఉస్మానియా ఆస్పత్రిని నిర్మించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. త్వరలోనే ఆస్పత్రి నిర్మాణ పనులు పట్టాలెక్కకున్నాయని చెబుతన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యశాఖకు చెందిన సంఘాల నేతలు, ఉస్మానియా వైద్యులు సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పురాతన భవనాన్ని కూల్చకుండానే కొత్త ప్రాంతంలో తిరిగి నిర్మించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## చేప తలకాయ తింటున్నారా? తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు!

ప్రతి ఒక్కరు వారికి ఇష్టమైన ఆహారాన్ని తీసుకుంటూ ఉంటారు. అయితే ఇష్టమైన ఆహారాన్ని తీసుకోవడమే కాదు మన శరీరానికి పోషకాలు వచ్చే ఆహారాన్ని తీసుకోవడం ముఖ్యం. అటువంటి పోషకాలు వచ్చే ఆహారాన్ని ఎంచుకొని తినడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే శాఖాహారులు పప్పు కూరలు, ఆకు కూరలతో పోషకాలను పొందుతుంటే, మాంసాహారులు చికెన్, మటన్, చేపలు తింటూ ఉంటారు.

### చేప తలకాయ తినటం మంచిదేనా

ఇక మన శరీరానికి పోషకాలు ఇచ్చే ఆహారంలో ముఖ్యంగా చెప్పవలసినవి చేపలు. శాఖాహారులను మినహాయించి మాంసాహారుల విషయానికి వస్తే చేపలు శరీరానికి మంచి ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. అయితే చేపలను తినేవారు ప్రత్యేకించి చేప తలకాయను కూడా తింటూ ఉంటారు. కొంతమంది చేప తలకాయలనే స్పెషల్ గా వండుకొని తినేవారు కూడా ఉన్నారు.

### చేప తలకాయలో పోషకాలు

అయితే చేప తలకాయ తినడం మంచిదేనా? చేప తలకాయ తినడం వల్ల ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చేప తలకాయలలో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది. అంతేకాదు చేప తలకాయలలో ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది మీకు ఆరోగ్యాన్ని ఇస్తుంది.

### కళ్ళు, మెదడు ఆరోగ్యానికి చేప తల

ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు చేప తలలను తినడం వల్ల వీరికి మంచి ప్రయోజనాలు చేకూరుతాయి. చేప తలకాయ తినడం వల్ల కంటి సంబంధిత సమస్యలు తొలగిపోతాయి. చేపల తలకాయలను తినడం వల్ల మెదడుకి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. తరచుగా మతిమరుపుతో బాధపడేవారు చేపతలను తింటే మతిమరుపు తగ్గుతుంది. మెదడు పదునుగా పనిచేస్తుంది. ఏదైనా సరే గుర్తుంచుకోగలిగిన సామర్థ్యం కూడా పెరుగుతుంది.

### చేప తల తింటే ఆరోగ్యం

అంతేకాదు చాలామంది శరీరంలో రాళ్ల సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. కిడ్నీలలో రాళ్లతోటి బాధపడుతూ ఉంటారు. ఇటువంటి వారు చేప తలకాయ తినడం వల్ల రాళ్ల సమస్య నుంచి బయటపడవచ్చు. ఎందుకంటే చేపలలో మన శరీరానికి పనికివచ్చే అనారోగ్యాలను దూరం చేసే ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. కనుక చేపతల తినొచ్చా లేదా అన్న సంశయం పక్కనపెట్టి ఎంచక్కా చేప తలను తినేయండి. ఈ కథనం వైద్య నిపుణుల సలహాలు, ఇంటర్నెట్ లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా రూపొందించబడినది. దీనిని ధ్రువీకరించలేదు.

## 'మినిమమ్' బ్యాలెన్స్..!

కనీస నిల్వలు పాటించని సేవింగ్స్ అకౌంట్ ఖాతాదారుల నుండి బ్యాంక్‌లు జరిమానా పేరుతో భారీగా సొమ్ము వసూలు చేయడం దారుణం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మినహా పదకొండు ప్రభుత్వ రంగ బ్యాంకులు 2023-24 ఆర్థిక సంవత్సరంలో పొదుపు ఖాతాల్లో కనీస నిల్వను నిర్వహించడంలో విఫలమైనందుకు ఖాతాదారుల నుండి రూ.2,331 కోట్లు వసూలు చేశాయని కేంద్ర ఆర్థిక శాఖ పార్లమెంటుకు నివేదించింది. అంతకు ముందు ఏడాది అంటే 2022-23లో రూ. 1,855 కోట్లు పిండుకోగా ఇప్పుడు 25.63 శాతం అదనంగా ఈ బ్యాంకులు గుంజుకున్నాయన్నమాట. గత మూడేళ్లలో కనీస నిల్వను నిర్వహించనందుకు ఖాతాదారుల నుండి రూ.5,614 కోట్లు వసూలు చేశాయి. ఈ విధంగా ఖాతాదారుల నుండి జరిమానా పేరిట డబ్బు అప్పనంగా కొట్టేయడం బ్యాంకులకు తగని పని. కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలను ఉదారంగా మాఫీ చేస్తున్న బ్యాంకులు సామాన్యుల నుండి ఇలా గోళ్లూడగొట్టి వసూలు చేయడం అమానుషం. బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ మాత్రం 2019-20 నుంచి కనీస బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయని ఖాతాదారులపై జరిమానా విధించడాన్ని నిలిపివేయడం కొంత ఊరట కలిగించే విషయం. ప్రభుత్వ రంగ బ్యాంకుల సంగతిలా వుంటే రకరకాల రూపాల్లో జనం సొమ్ము కొల్లగొట్టే ప్రయివేటు బ్యాంకులు తమ ఖాతాల్లో కనీస నిల్వలు ఉంచడంలో విఫలమైతే ఖాతాదారుల నుంచి భారీ మొత్తాలను వసూలు చేస్తున్నాయి. ఆ విధంగా బ్యాంకులు సేవింగ్స్ ఖాతాదారుల నుండి ఈ రూపంలో సొమ్ము లూటీ చేయడం అమానుషం. బ్యాంకుల్లో సేవింగ్స్ ఖాతా తెరిచేది పేదలు, సామాన్య మధ్యతరగతి వారేనని వేరుగా చెప్పనక్కరలేదు. అంతే కాదు! వివిధ రకాల ప్రభుత్వ పథకాలకు, రాయితీలు పొందడానికీ బ్యాంకు ఖాతా తప్పనిసరి అంటూ జనం చేత వాటిని తెరిపించేది ప్రభుత్వ అధికారులు లేదా వాటి ప్రమోటర్లే కదా! నరేంద్ర మోడీ తొలిసారి ప్రధాని అయిన సందర్భంలో విదేశాల్లోని నల్లధనాన్ని ప్రజల ఖాతాలో వేస్తామని సాగించిన భారీ ప్రచారాన్ని ఒక్కసారి గుర్తు చేసుకుంటే ఈ పాపంలో పాలకుల పాత్ర ఎంతుందో విదితమవుతుంది. ఆనాటి




జన్‌ధన్ ఖాతాల హడావుడి కూడా ఎవరూ మర్చిపోలేరు. ఒకవైపున సర్కారువారే ఖాతాలు తెరిపించి వాటికి అనుసంధానంగా ఇన్సూరెన్స్ కూడా జత చేసి ఆ ప్రీమియంను ఖాతాదారుల నుండి వసూలు చేసిన విషయం చాలా మందికి అసలు తెలియనే తెలియదు. ఈ రూపంలో ఏటా ప్రీమియం కత్తిరింపు జరిగి కనీస నిల్వ తరిగిపోయిన ఖాతాదారులు కోకొల్లలు. ఇది కూడా బ్యాంకులు చేస్తున్న మరోవిధమైన లూటీయే కదా! పొదుపు ఖాతా నిర్వహణకు ఆ యా బ్యాంకులకు ఓవర్‌హెడ్స్ రూపంలో కొంత ఖర్చయ్యేమాట నిజమేకానీ వారు జరిమానా పేరిట గుంజుతున్నంత మొత్తమైతే అవ్వదన్నది నిర్వివాదాంశం. అన్నిటి ధరలు విపరీతంగా పెరిగిపోతుండగా మరోవైపున ప్రజల ఆదాయాలు తరిగిపోతున్నాయని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. ధరలు, నిరుద్యోగం అన్న రెండు ప్రధానాంశాలే ఇటీవలి సాధారణ ఎన్నికల్లో ప్రభావితం చేశాయని పలు సర్వేలు నిగ్గు తేల్చాయి. ఇటువంటి నేపథ్యంలో ప్రజలు బ్యాంకుల్లో పొదుపు చేయడం అనేది ఓ మిలియన్ డాలర్ల ప్రశ్న లాంటిది. ఏడాదికేడాది ప్రజల పొదుపు తరిగిపోతున్నదని కేంద్ర గణాంకాల సంస్థ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రతికూల పరిస్థితుల్లో ప్రజల్లో పొదుపు పట్ల అవగాహన కలిగించి, ఆసక్తి పెంచడం బ్యాంకులు, అంతకు మించి ప్రభుత్వమూ చేపట్టవలసి వుంది. ఆ పని మానేసి కనీస ఖాతా నిల్వ లేదనో ఇంకో పేరుతోనో ప్రజలపై భారాలు వేస్తూ పోతే అసలు బ్యాంకు గడపనెక్కడానికే జనం భయపడే స్థితి దాపురించే ప్రమాదముంది. 2008లో ప్రపంచాన్ని చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం భారతదేశాన్ని అంతలా దెబ్బ తీయకపోవడానికి మన బ్యాంకింగ్ రంగమూ, ద్రవ్య నిర్వహణా వ్యవస్థల పటిష్టత ఒక ముఖ్య కారణమని విశ్లేషకులు నిర్ధారించారు. మన బ్యాంకింగ్ వ్యవస్థను మరింతగా పటిష్టపరుచుకోవాలి. ఇంకా ఎక్కువ మందిని వాటి పరిధిలోకి తేవడం ఎంతో అవసరం. ప్రజల్లో పొదుపు పట్ల ఆసక్తి పెంచేందుకు తగు ప్రోత్సాహకాలివ్వాలి తప్ప బ్యాంకులు రకరకాల పేర్లతో జరిమానాలు విధించడం ఇప్పటికైనా మానుకోవాలి.

## మూడో పతక రేసులో మను భాకర్

### 25మీ. పిస్టల్‌లో ఫైనల్‌కు.. నేడే తుదిపోరు

### ఇషా సింగ్ అవుట్

### ఆసీస్‌పై భారత హాకీ జట్టు విజయం

ఒక్క రోజులోనే ఎంత తేడా.. పతక రేసులో ఉన్న పలువురు అథ్లెట్లు గురువారం తీవ్రంగా నిరాశపర్చగా, 24 గంటలు గడవక ముందే ఇతర విభాగాల్లో భారత్ మెరుగైన ప్రదర్శన కొనసాగించింది. రెండు కాంస్యాలతో జోరు మీదున్న యువ షూటర్ మను భాకర్ తాజాగా 25మీ. పిస్టల్ ఈవెంట్‌లోనూ శనివారం పతకం కోసం బరిలోకి దిగనుంది. అంతేకాదు.. ఒకే ఒలింపిక్స్‌లో మూడు ఈవెంట్లలోనూ ఫైనల్‌కు చేరి చరిత్ర సృష్టించింది. అటు ఈ మెగా ఈవెంట్‌లో 52 ఏళ్ల తర్వాత భారత హాకీ జట్టు ఆసీస్‌పై గెలవగా, లక్ష్యసేన్ బ్యాడ్మింటన్‌లో సెమీస్‌కు చేరి సంచలనం సృష్టించాడు. మిక్స్‌డ్ డబుల్స్ ఆర్చరీలో మన జోడీ మెడల్ కోల్పోయినా.. సెమీస్‌కు చేరి రికార్డు నెలకొల్పింది. పారిస్: యువ షూటర్ మను భాకర్ హ్యాట్రిక్ మెడల్‌పై గురిపెట్టింది. శుక్రవారం తాను పాల్గొన్న మూడో ఈవెంట్ అయిన 25మీ. పిస్టల్ క్వాలిఫికేషన్‌లో 590 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఇప్పటికే ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు ఖాతాలో వేసుకున్న తొలి భారత అథ్లెట్‌గా చరిత్రకెక్కిన ఈ 22 ఏళ్ల యువ షూటర్ ఆ ఘనతను మరింత ఎత్తుకు తీసుకెళ్లాలనుకుంటోంది. శనివారం జరిగే ఫైనల్లో తను ఇదే ప్రదర్శన కనబరిస్తే స్వర్ణమో, రజతమో ఖాయం కానుంది. అదే జరిగితే హ్యాట్రిక్ మెడల్స్‌తో భారత ఒలింపిక్ చరిత్రలో సరికొత్త రికార్డు నెలకొల్పినట్టవుతుంది. 592 పాయింట్లతో హంగేరీ షూటర్ వెరోనికా మేజర్ తొలి స్థానంలో నిలిచింది. ఇది ఒలింపిక్ రికార్డు. మొదట ప్రిసిషన్ రౌండ్‌లో మను 97, 98, 99 స్కోరుతో 294 పాయింట్లు సాధించి టాప్-3లో నిలిచింది. ఆ తర్వాత ర్యాపిడ్‌లో తొలి సిరీస్‌లో ఏకంగా 100 స్కోరు చేయగా.. అనంతరం 98, 98తో 296 పాయింట్లు దక్కించుకుని ద్వితీయ స్థానంలో నిలిచింది. మరోవైపు తెలంగాణ షూటర్ ఇషా సింగ్ పేలవ ఆటతీరుతో 581 పాయింట్లతో 18వ స్థానంతో ఇంటిముఖం పట్టింది. షాట్‌గన్‌లో నిరాశ: భారత షాట్‌గన్ షూటర్ల నిరాశాజనక ప్రదర్శన కొనసాగుతూనే ఉంది. పురుషుల స్కీట్ తొలి రోజు క్వాలిఫికేషన్‌లో అనంత్ జీత్ సింగ్ నరుక 68 పాయింట్లతో 26వ స్థానంలో నిలిచాడు. ఆరుగురు షూటర్లు ఫైనల్‌కు చేరేందుకు నేడు మరో రెండు క్వాలిఫికేషన్ రౌండ్లు ఆడాల్సి ఉంది.



### 23వ స్థానంలో పన్వర్

పురుషుల సింగిల్ స్కల్స్‌లో భారత రోవర్ బల్‌రాజ్ పన్వర్ తన ప్రస్థానాన్ని 23వ స్థానంతో ముగించాడు. ఇంతకుముందే పతక రౌండ్ నుంచి అవుటైన తను ఫైనల్ 'డి'కి చేరాడు. 19-24 వర్గీకరణ మ్యాచ్ అయిన ఈ పోటీలో తను 7:02.37 టైమింగ్‌తో ఐదో స్థానంలో నిలవగలిగాడు.

### వెనుకంజలో శుభాంకర్

పురుషుల వ్యక్తిగత విభాగంలో గోల్ఫర్ శుభాంకర్ శర్మ రెండో రౌండ్‌లో 25వ స్థానంలో కొనసాగుతున్నాడు. శని, ఆదివారాల్లో మరో రెండు రౌండ్లు జరగాల్సి ఉన్నాయి.

### తులికా మన్ తొలి రౌండ్‌లోనే..

భారత్ నుంచి గేమ్స్‌లో పాల్గొంటున్న ఏకైక జుడోక తులికా మన్ పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది. మహిళల o78కేజీ విభాగంలో క్యూబాకు చెందిన ఇడాలిస్ ఆర్టిజ్ చేతిలో తను 0-10 తేడాతో చిత్తుగా ఓడింది. కేవలం 28 సెకన్లలోనే ఈ మ్యాచ్ ముగియడం గమనార్హం.

### ఫైనల్లో అల్కారజ్

ఒలింపిక్స్ టెన్నిస్‌లో ఫైనల్ చేరిన అతి పిన్న వయస్కుడిగా 21 ఏళ్ల స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కారజ్ చరిత్ర సృష్టించాడు. ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్ టైటిళ్లు నెగ్గి ఊపుమీదున్న అల్కారజ్ విశ్వక్రీడల్లో పసిడి అందుకునేందుకు అడుగుదూరంలో నిలిచాడు. శుక్రవారం జరిగిన ఏకపక్ష సింగిల్స్ సెమీస్ పోరులో 6-1, 6-1తో ఫెలిక్స్ అగర్ అలియాస్సిమ్ (కెనడా)ను చిత్తుగా ఓడించి, స్వర్ణానికి అడుగు దూరంలో నిలిచాడు. ఆదివారం జరిగే ఫైనల్లో టాప్ సీడ్.. సెర్బియా దిగ్గజం జొకోవిచ్ లేదా ఇటలీ ప్లేయర్ లోరెంజో ముసెట్టితో అమీతుమీ తేల్చుకోనున్నాడు.

### పారిస్‌లో నేటి భారతం

షూటింగ్: మహిళల స్కీట్ క్వాలిఫికేషన్ (తొలిరోజు): రైజా ఢిల్లాన్, మహేశ్వరి చౌహాన్ (మ. 12.30)బీ మహిళల 25 మీటర్ల పిస్టల్ మెడల్ రౌండ్ : మను భాకర్ (మ. 1 గం.) ఆర్చరీ: మహిళల వ్యక్తిగత విభాగం (1/8 ఎలిమినేషన్స్): దీపికా కుమారిగీ మిచెల్లె క్రాపెన్ (జర్మనీ) (మ. 1.50 గం.), భజన్ కౌర్ - దయానంద చౌరునీసా (ఇండోనేసియా) (మ. 2.05) సెయిలింగ్: పురుషుల డింగీ రేసు 5, 6 : విష్ణు శరవణన్ (మ. 3.45)బీ మహిళల డింగీ రేసు 5, 6 - నేత్ర కుమనన్ (సా. 5.55) బాక్సింగ్: పురుషుల వెల్టర్ వెయిట్ క్వార్టర్‌ఫైనల్స్ : నిషాంత్ దేవ్ గీ మార్కో వెర్డె (మెక్సికో) (రా. 12.18).

### క్యూ కడుతున్న ఆఫర్లు

ఒలింపిక్స్‌లో పతకం కొడితే క్రీడాకారులకు పేరు ప్రతిష్ఠలతో పాటు డబ్బు కూడా భారీస్థాయిలో వచ్చిపడుతుంది. ప్రైజ్‌మనీ రూపంలో కాదు గానీ.. పతక వీరులకు కోట్లు కుమ్మరించేందుకు వాణిజ్య సంస్థలు సిద్ధంగా ఉంటాయి. ఇప్పుడు షూటర్ మను భాకర్ పరిస్థితి కూడా ఇదే. ఏకంగా రెండు పతకాలతో చరిత్ర సృష్టించిన ఈ 22 ఏళ్ల షూటర్ కోసం పలు స్పాన్సరర్లు క్యూ కడుతున్నారు. తమ సంస్థకు ప్రచారకర్తగా ఉండాలంటూ ఇప్పటికే దాదాపు 40కిపైగా బ్రాండ్‌లు భాకర్‌ను సంప్రదించాయి. ఈ విషయాన్ని మను భాకర్ ఎండార్స్‌మెంట్లను పర్యవేక్షించే ఐఓఎస్ స్పోర్ట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సీఈవో, ఎండీ నీరవ్ తోమర్ వెల్లడించారు. పారిస్ ఒలింపిక్స్‌కు ముందు ఒక్కో ఎండార్స్‌మెంట్‌కు రూ. 20 నుంచి 25 లక్షలు వసూలు చేసిన భాకర్‌కు ఇప్పుడు అంతకు ఆరురెట్లు అదనంగా అంటే దాదాపు ఒకటిన్నర కోటి నుంచి రూ. 2 కోట్లు ఇచ్చేందుకు సంస్థలు పోటీపడుతున్నాయని తోమర్ తెలిపారు.

## స్కిల్స్ వర్సిటీ బిల్లుకు మండలి ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ శాసన మండలి సమావేశాలు ఆరో రోజు ప్రశాంతంగా జరిగాయి. శుక్రవారం ఉదయం 10 గంటలకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశాలు ప్రారంభమైన వెంటనే ప్రత్యేక మోషన్స్‌పై ఉపాధ్యాయ సభ్యులు రఘోత్తమ్‌రెడ్డి, నర్సిరెడ్డి, ఎంవీఎన్‌రెడ్డి, నవీన్‌కుమార్, తాతామధు, వాణీదేవి, టీ జీవన్‌రెడ్డి, తీన్మార్ మల్లన్న, బల్మూరి వెంకట్, బేగ్ తదితరులు మాట్లాడారు. తీన్మార్ మల్లన్న, బల్మూరి వెంకట్, జీవన్‌రెడ్డి, అల్లుబెల్లి నర్సిరెడ్డి పిటిషన్లు అందించారు. కాగ్ 2023 ఆడిట్ రిపోర్ట్‌ను ప్రవేశపెట్టారు. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించి 2014-15 నుంచి 2019-20 వరకు వార్షిక నివేదికలు సభ ముందుంచారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ, సుప్రీంకోర్టు తీర్పుపై సభలో చర్చ జరిగింది. సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ సభాపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి స్వాగతించారు. అనంతరం గోరటి వెంకన్న మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలులో ప్రభుత్వం ఎందుకు తొందరపడుతున్నదని ప్రశ్నించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బిల్లుపై చర్చ జరిగింది. పలువురు సభ్యులు సూచనలు, సలహాలివ్వడంతో పాటు అనేక సందేహాలు వ్యక్తం చేశారు. డిగ్రీ, పీజీ స్థాయిలో యువతకు నైపుణ్యాలు రాత్రికి రాత్రే నేర్పిస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని, పాఠశాల స్థాయి నుంచే నైపుణ్యాలు నేర్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ సూచించారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం నిధులు ఎలా సమీకరిస్తారని, బోధకులను ఏ ప్రాతిపదికన నియమిస్తారని, అడ్మిషన్ల విధానం, స్టూడెంట్ అవుట్ రీచ్ ఎలా ఉంటుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎస్ వాణీదేవి ప్రశ్నించారు. రాష్ట్రంలో ఐటీఐలు, పలు యూనివర్సిటీలు ఖాళీ అవుతున్నాయని, వాటిలో స్కిల్స్ యూనివర్సిటీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు సూచించారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై అనేక అనుమానాలున్నాయని, మరింత లోతైన అధ్యయనం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతామధు అభిప్రాయపడ్డారు. చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ అగ్రికల్చర్, డైరీ టెక్నాలజీ, వెటర్నరీ వంటి అంశాలపై యువతకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోర్సులను ప్రవేశ పెట్టాల్సిన అవసరముందని పేర్కొన్నారు. మధుసూదనాచారి, టీ జీవన్‌రెడ్డి, ఎంవీఎన్ రెడ్డి తదితరులు అభిప్రాయాలు తెలిపారు. అనంతరం బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించారు.

### సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ స్వాగతిస్తున్నది.




ఎస్సీ వర్గీకరణపై 2014లోనే నాటి సీఎం కేసీఆర్ అన్ని పార్టీల ఆమోదంతో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. ప్రధానిని కలిసిన ప్రతి సందర్భంలో ఒత్తిడి కూడా తెచ్చారు. ఈ తీర్పు రావడంలో కేసీఆర్ పాత్ర కూడా కీలకం. ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నా. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటును ఆహ్వానిస్తున్నాం. ప్రస్తుత విద్యావ్యవస్థలో 20 ఏండ్లు చదివిన తర్వాత ఉద్యోగాల్లో చేరే సమయానికి ప్రత్యేక కోర్సులు చదవాల్సి వస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో స్కిల్స్ యూనివర్సిటీ రావడం మంచి పరిణామం.

**-సిరికొండ మధుసూదనాచారి,**

**బీఆర్ఎస్ పక్ష నేత**

మాలల హక్కుల కోసం ఉద్యమిస్తాం

దేశంలో మెజార్టీ ప్రజల డిమాండ్ ఎస్సీ వర్గీకరణ. మాల-మాదిగల మధ్య కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయి. దమాషా ప్రకారం మాలలకు వాటా ఇవ్వాలి. నిష్పక్షపాతంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి. మాదిగలకు వ్యతిరేకం కాదు. మాలల రిజర్వేషన్ హక్కుల కోసం ఉద్యమించాలి. వర్గీకరణ ఉద్యమాన్ని రాజకీయ నాయకులు స్వలాభం కోసం వాడుకున్నారు. వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకంత ఉత్సాహం చూపిస్తున్నది?

**-గోరటి వెంకన్న, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ**

### పాలేరు ఆయకట్టుకు అన్యాయం

సీతారామ ప్రాజెక్టు నీళ్లను మంత్రులు తమ సొంత ప్రాంతాలైన మధిర, సత్తుపల్లికి తీసుకెళ్తున్నారు. దీనివల్ల పాలేరుకు అన్యాయం జరుగుతున్నది.

**-తాతా మధు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ**

తలసేమియాను ఆరోగ్యశ్రీలో చేర్చాలి ఆరోగ్య శ్రీ సేవల్లో తలసేమియా వ్యాధిని చేర్చాలి. తలసేమియా బాధితులు నెలల వ్యవధిలో కొత్త రక్తం ఎక్కించుకోవాల్సి ఉంటుంది

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com